


# మహ్మదాపూర్‌లో 14క్వింటాళ్ల నకిలీ విత్తనాలు స్వాధీనం

-అన్నదాతలను ఆగం చేస్తున్న నకిలీ విత్తనాలు
-నకిలీ,కాలం చెల్లిన పురుగుల మందులను విక్రయిస్తే తాట తీస్తం
-సమాచారమదిస్తే వివరాలు గోప్యంగా ఉంచుతాం
-జిల్లా టాస్క్‌ఫోర్స్ సిబ్బంది,హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్


నకిలీ విత్తనాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

**హుస్నాబాద్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త**

అరద్రాతల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని వారిని మాయమాటలతో బోల్తా కొట్టించి నకిలి పత్తివిత్తనాలను అంటగడుతున్న విషయంపై జిల్లా టాస్కోర్స్ సిబ్బందితో పాటు హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్ మెరుపుదాడులు నిర్వహించి పట్టుకున్న సంఘటన హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది.వ్యవసాయశాఖ ఫిర్యాదు మేరకు జిల్లా పోలీస్‌కమిషనర్ ఆదేశాలతో జిల్లా టాస్క్ ఫోర్స్ సిబ్బందితో కలిసి హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్ మెరుపుదాడులను నిర్వహించారు.ఈదాడుల్లో మహ్మదాపూర్ గ్రామానికి చెందిన ముక్కెర మల్లయ్య తన ఇంటిలో నిల్వ చేసి ఉంచిన 50కిలోల చొప్పున పత్తి విత్తనాలు కలిగిన సంచులు 29బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు.ఇవి మొత్తం 14క్వింటాళ్ళ 50కిలోలు ఉంటాయని తోట మహేష్ వివరించారు.ఈ విషయంపై తోట మహేష్ మట్లాడుతూ నకిలీవిత్తనాలు,నకిలీ పురుగుమందులు,కాలంచెల్లిన మందులను విక్రయిస్తూ రైతాంగాన్ని భ్రష్టుపట్టిస్తున్న వారి సమాచారాన్ని పోలీస్‌శాఖకు అందిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ధైర్యం చెప్పారు.అన్నదాతలనూగంచేసి సొమ్ము చేసుకోవాలనుకుంటున్న దగా వ్యాపారులపై ఉక్కుపాతం మోపుతామని హెచ్చరించారు.నిత్యం ఇలాంటి వ్యాపారులపై నిఘా ఉంటుందని చెప్పారు.ఈ వ్యాపారం హుస్నాబాద్,అక్కన్నపేట,కోహెడలతో పాటు ఇతర జిల్లాల రైతులకు విక్రయిస్తున్నారని తమకు పక్కా సమాచారం ఉందని అన్నారు.ఈ విషయంపై తమశాఖకు చెందిన 8712667447,8712667446లకు ఫోన్ చేయాలని రైతులకు సూచించారు.ఏ దుకాణంలో కొనుగోలు చేసినా రైతులు తప్పకుండా బిల్లు తీసుకోవాలని సూచించారు.

# జిల్లా ప్రజలకు షబ్బే బరాత్ పర్వదిన శుభాకాంక్షలు

-అల్లా దయలో ప్రజలందరూ సంతోషాలతో ఉండాలి
-మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్ధిపేట రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :**

సిద్దిపేట జిల్లా ప్రజలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు షబ్బే-బరాత్ పర్వదినం సందర్భంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు రెండు రోజుల ఉపవాస దీక్షలు చేయడంతో పాటు రాత్రంతా జాగారం చేసి ప్రత్యేకంగా నమాజులు, ఖురాన్ చదువుతారని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సంతోషాలతో ఉండాలని అల్లాతో ప్రార్థిస్తున్నట్లు వివరించారు.

# శిశు మరణాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలి

-జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

శిశు మరణాలు జరగకుడా నివారణ చర్యలు చేపట్టాలని గర్భిణీ సమయంలోనే పోషకాహారంపైన అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో శనివారం అమె శిశు మరణాల నియంత్రణపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. తల్లిపాల అవశ్యకతపై గర్భిణీలకు ముందు అవగాహన కల్పించాలని ఏవైనా సమస్యలు కనబడిన వెంటనే అశ్రద్ధ చేయకుండా అసుపత్రికి వెళ్లాలన్నారు. ప్రతి పిహెచ్‌సిలో అరోగ్యశాఖ, శిశు సంక్షేమశాఖ అధ్వర్యంలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని శిశు మరణాల నివారణకు చర్యలు తీసుకోవాలని అదేశించారు. కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ కాశీనాథ్, డిఐఓ విజయరాణి, వైద్యులు రజిని, మల్లేశ్వరి, ప్రభాకర్, వేణు,సాయిరాం, సాయికిరణ్, అంగన్‌వాడీ సీడీపీవోలు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

**మార్చి 3,4,5 తేదీలలో పోలియో కార్యక్రమం**

జిల్లా స్థాయిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని మార్చి 3,4,5వ తేదీలలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. కలెక్టరేట్‌లో శనివారం పల్స్ పోలియో ఇమ్యునేషన్ ప్రోగ్రాంపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మార్చి 3న బూత్ యాక్టివిటీ, 4,5వ తేదీలలో ఇంటింటా అక్టివిటీ నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో 2,96,352 గృహాలను సందర్శించి 82,075 మంది 5 యేండ్లలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను అందించాలని అదేశించారు. 37 ప్రాథమిక అరోగ్య కేంద్రాల పరిధిలో 194 ఉప కేంద్రాలలో 717 బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 306 హై రిస్క్ ప్రాంతాలను గుర్తించామని వాటిపైన ప్రత్యేక శ్రద్ధ వహించి వంద శాతం పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని అదేశించారు. కార్యక్రమాన్ని నిర్వహించడానికి 122 మంది సూపర్‌వైజర్లు, 2977 వాక్సినేటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు మురారి రాజేంద్రప్రసాద్, కాశీనాథ్, విజయరాణి,రజిని, మల్లేశ్వరీ , డీఈవో శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, విద్యుత్, రవా ణాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ ప్రస్థానానికి ఈ పరుగులు ..?

-పేరుకే కమిటీ ఉన్నా అసలు లెక్కలు తెలియని వైనం
-లెక్కలు తేల్చాలంటున్న రన్నింగ్ అసోసియేషన్ సభ్యులు
-మార్చి 10న హాఫ్ మారథాన్ కార్యక్రమం
- లెక్కలతో ఎలాంటి సంబంధం లేదు
-హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్

**హుస్నాబాద్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త**

ఏ ప్రస్థానం కోసం ఈ పరుగులు(హాఫ్‌మారథాన్) పెడుతున్నామంటూ ఆవేదన చెందుతూ గళమెత్తి రన్నంగ్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ప్రశ్నిస్తున్నారు.నాలుగవ విడత ఈ మార్చి 10న నిర్వహిసునతన్నారని ఇది వాస్తవంగా ఇది ఒక మంచి కార్యక్రమం యువతకు ప్రోత్సాహన్ని ఇచ్చేలా అప్పట్లో హుస్నాబాద్ డివిజన్‌లో పని చేసిన పోలీస్ అధికారులు సిఐ లేతాకుల రఘుపతిరెడ్డి,అక్కన్నపేట ఎస్ఐ కొత్తపల్లి రవి ఈ ప్రాంతంలోని ఆయా గ్రామాల్లో పరుగులు పెడుతూ యువతను కూడా పరుగులు పెట్టేలా చేశారు.ఈ నేపథ్యంలోనే హుస్నాబాద్‌లో మొదటిసారిగా మార్చి 2021లో హాఫ్‌మారథాన్ పోటీలను ఆర్భాటంగా అంగరంగ వైభవంగా హుస్నాబాద్ పోలీస్‌ల అధ్యక్షతన నిర్వహించారు.అనతరం మరో రెండుమార్లు కూడా హుస్నాబాద్‌లో ఈ హాఫ్‌మారథాన్ కార్యక్రమాలను చేపట్టారు.ఇదిలా ఉండగా ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు గాను 21కె రన్,10కె రన్,5కె రన్ పోటీల్లో పాల్గొనేందుకు యువత ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.ఇదే కాకుండా ఇక్కడి రన్నింగ్ అసోసియేషన్ కమిటీతో పాటు పోలీస్ అధికారులు కలిసి తెలంగాణ రాష్ట్రంలోని బడా పారిశ్రామికవేత్తల నుండి కొంత మొత్తాన్ని స్పాన్సర్(పెట్టుబడుల)రూపంలో సేకరించి ఇందులో నుండి నగదు బహుమతులతో పాటు విజేతలకు మెడల్స్‌ను బహుకరించారు.ప్రస్తుతం ఈ మార్చి నెల 10న హాఫ్‌మారథాన్ పోటీలను నిర్వహిస్తున్న దృష్ట్యా ఈ లెక్కల వ్యవహారాన్ని తేల్చాల్సిన అవసరం ఉందంటున్నారు.ఈ వ్యవహారం పైనే ప్రస్తుతం రన్నింగ్‌కమిటీ,పోలీస్ బాస్‌ల మధ్య కొంత అంతర్గతంగా రగడ మొదలైనట్లు రన్నింగ్ అసోసియేషన్ వర్గాల నుండి అందిన సమాచారం మేరకు వినికిడి.తెలంగాణ వ్యాప్తంగా అప్పుడు హుస్నాబాద్ పోలీస్‌లు జిల్లా పోలీసుల సహకారంతో కార్యక్రమాన్ని చేపట్టి ఔరా అనిపించుకున్నారు.దీంతో పాటు ఇక్కడి యువత సైతం వారి ఆరోగ్య పరంగా రన్నింగ్ చేస్తూ అలాగే వారి భవిష్యత్తును సైతం తీర్చిదిదునదకునేందుకు పోలీస్‌శాఖ ఒక మంచి వేదికను యువతకు అందించిందని చెప్పవచ్చు.అయితే ఇందులో యువతలో ప్రోత్సాహన్ని నింపేందుకు ఏర్పాటు చేసిన రన్నింగ్ కమిటీతో పాటు అంతర్గతంగా సహకారం అందిస్తున్న పోలీస్‌శాఖ కమిటీ సభ్యులకు ఈ కార్యక్రమం ద్వార ఎంత మొత్తాన్ని సేకరించారు.ఇందులో ఎంత ఖర్చు పెట్టారనే లెక్కలు చెప్పకుండా వారికి ఇష్టమైన రీతిలోనే కార్యక్రమాన్ని చేసుకుంటూ పోతున్నారని ఇందులో మతలబేందని కమిటీ సభ్యులు ప్రశ్నిస్తున్నారు.ఇదే కాకుండా ఈ కమిటీలో కొంతమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు సైతం సభ్యులుగా ఉన్నారని వీరు ఇలాంటి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనేందుకు బదులు కొనసాగుతున్నా దుమ్మాలు కొట్టి పోలీస్ అధికారుల మెప్పు కోసం ఈ కార్యక్రమాలకు హాజరవుతున్నారని మండిపడుతున్నారు.అదే ఈ లెక్కల విషయంలో మాత్రం సభ్యులకు తెలుపకుండా మౌనంగా దాటవేస్తున్నారని అంటున్నారు.రిజిస్ట్రేషన్ రూపంలో ఎంత వస్తుంది అలాగే పారిశ్రామిక ఎత్తల నుండి ఎంత సేకరిస్తున్నారు ఇందులో ఎంత ఖర్చు చేస్తున్నారని రన్నింగ్ కమిటీ సభ్యులకు వివరించాలని కొందరు కమిటీ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.


సిద్దిపేటలో హాఫ్‌మారథాన్ కార్యక్రమంపై పోలీస్ కమిషనర్ పోస్టర్ విడుదల చేసిన దృశ్యం(ఫైల్‌ఫోటో)

**-ఈ లెక్కల సంగతి పోలీస్‌లకు సంబంధం లేదు**
**-రన్నింగ్ కమిటీ తేల్చుకోవాలి -హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్**

హాఫ్‌మారథాన్ పరుగుల పందెంకు సంబంధించిన లెక్కల వ్యవహారం అంతా రన్నింగ్ అసోసియేషన్ బాధ్యత వహిస్తుందని ఇందులో పోలీస్ అధికారులకు ఎలాంటి సంబంధం లేదంటూ హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్ సిఐ ఎర్రల కిరణ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమానికి తమవంతుగా పోలీస్‌శాఖ సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ హాఫ్‌హామరథాన్ కార్యక్రమాన్ని లెక్కల కోసం ఇలా రన్నింగ్ కమిటీ బజారులోకి ఈడిస్తే ఇక భవిష్యత్తులో తమ పోలీస్‌శాఖ ఎలాంటి సహకారం ఇవ్వబోదని హెచ్చరిస్తూ అవసరమైతే ఇక ముందు భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని నిర్వహించకుండా పోలీస్‌శాఖ వైదొలుగుతుందని ఎర్రల కిరణ్ హెచ్చరించారు.

# ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండ జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ

-ప్రభుత్వ పథకాలకు ప్రాధాన్యతనిస్తూ పరిపాలనను ప్రజల వద్దకు తీసుకెళ్లడమే తమ ప్రధాన లక్ష్యం
-జిల్లా నూతన కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండ జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసిన తగు చర్యలు తీసుకుంటానని జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మిక్కిలినేని మను చౌదరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధాన పథకాలకు ప్రాధాన్యతనిస్తూ పరిపాలనను ప్రజల వద్దకు తీసుకెళ్లడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజావాణి దరఖాస్తులను పూర్తిగా పరిశీలించి వాటిని త్వరగా పరిష్కరించడానికి జిల్లా అధికారులతో ప్రత్యేక చర్యలు చేపడుతానని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలలో సుశిక్షతులైన ఉపాధ్యాయులు,అన్ని మౌళిక వసతులు ఉన్నాయని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సరైన మోటివేషన్ ఇప్పించి కార్పోరేట్ స్థాయికి మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామన్నారు. అబ్దుల్ కలాం చెప్పినట్లు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని కష్టపడి కృషి చేస్తే యువత విజయాలను సాధిస్తారని తెలిపారు. అంతకు ముందు జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడానికి జిల్లా కలెక్టరేట్‌కు విచ్చేసిన మిక్కిలినేని మను చౌదరికి జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, శ్రీనివాస్‌రెడ్డి, ఎఓ అబ్దుల్ రహమాన్‌తో పాటు అధికారులు స్వాగతం పలికారు. జిల్లా అదనపు కలెక్టర్లతో పాటు కలెక్టరేట్ సిబ్బంది నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మిక్కిలినేని మను చౌదరని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.


నూతన కలెక్టర్ మను చౌదరికి పుష్పగుచ్చం అందజేస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

# సిద్దిపేట జిల్లాలో కలెక్టర్‌గా పని చేయడం ఒక ప్రత్యేక అనుభూతిని ఇచ్చింది


బదిలీపై వెళ్తున్న కలెక్టర్ ప్రశా ంత్ జీవన్‌పాటిల్‌ను సత్కరించి మెమోంటో అందిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :**

సిద్దిపేట జిల్లాలో కలెక్టర్‌గా పని చేయడం ఒక ప్రత్యేక అనుభూతిని ఇచ్చిందని బదిలీపై ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిగా, నీటిపారుదల అండ్ కమాండ్ ఏరియా అభివృద్ధి శాఖకి వెళ్తున్న తాజా మాజీ కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో శనివారం బదిలీపై వెళ్తున్న ప్రశాంత్‌జీవన్‌పాటిల్‌కు అభినందన సభ నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మిక్కిలినేని మను చౌదరికి స్వాగత సభను జిల్లా అధికార యంత్రాంగం నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రశాంత్ జీవన్‌పాటిల్ మాట్లాడుతూ అనుభవం గల అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో విధులను సక్రమంగా నిర్వహించానని తెలిపారు. ఇతరులు చెప్పేది పూర్తిగా వింటే ఏ పని అయినా సులభంగా చేయవచ్చునని తెలిపారు. పనులపై అవగాహన ముందస్తు ప్రాణాళిక ఉంటే ఎస్ఎంఎస్‌ల ద్వారా కూడా పనులను నిర్వహించవచ్చునని తెలిపారు. మల్లన్నసాగర్,గౌరవెల్లి, కొండపోచమ్మ పనులు చాలా సున్నితమైనవని తెలిపారు. పరిపాలనలో జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా అధికార యంత్రాంగం అందించిన సహాయ సహకారాలతో పనులను సులభతరం చేశానని తెలిపారు. నూతనంగా జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మిక్కిలేనేని ను చౌదరి మాట్లాడుతూ జిల్లా అధికారుల సమన్వయంతో సిద్దిపేట జిల్లాను అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ప్రశాంత్ జీవన్‌పాటిల్‌ను నూతన కలెక్టర్ మను చౌదరి దంపతులను అధికారలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సీపీ డా॥ అనురాధ, కలెక్టరేట్ ఎవో, రెవెన్యూ, ఇతరశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు నిబంధనలు పాటించాలి : సిఐ మురళి

**గజ్వేల్, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త):** వాహనదారులు నియమ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వాహనదారులు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ వాహనం నడపాలని, ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీట్‌బెల్ట్ తప్పని సరిగా పెట్టుకోవాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ముఖ్యంగా రాష్ డ్రైవింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సురక్షిత డ్రైవింగ్‌తో మీకు మీ కుటుంబానికి ఎంతో మేలు జరుగుతుందని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్‌లో రోడ్లపై అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయకూడదని, ఇటీవల ముగిసిన రోడ్డు భద్రత మాసోత్సవాలలో వాహనదారులకు పలు సూచనలు చేయడం జరిగిందని తెలిపారు.

# అమ్మవారికి బోనాల ఊరేగింపు


అమ్మవారికి బోనాలను

**చిన్నశంకరంపేట,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:**

చిన్నశంకరంపేట మండలం జంగరాయిలో రెండు రోజులుగా దుర్గామాత అమ్మవారి ఆలయ వార్షికోత్సవాలలో శనివారం నాడు అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. సాయంత్రం గ్రామస్తులు అమ్మవారికి బోనాలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నూతన తహసీల్దార్‌గా బాలరాజు

**కొండపాక, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

కొండపాక తహసీల్దార్‌గా జి. బాలరాజు శనివారం బాధ్యతలు స్వీకరించారు. గత పది రోజుల క్రితం ఇక్కడ పని చేసిన శ్రీనివాస్ బదిలి పై గజ్వేల్ వెళ్లగా అక్కడ పని చేసిన బాలరాజు ఇక్కడికి వచ్చారు. బాలరాజు అలస్యంగా డ్యూటీలో జాయిన్ కావడంతో గత రెండు రోజుల క్రితం డిప్యూటీ తహసీల్దార్ నీలిమాకు తహసీల్దార్‌గా బాధ్యతలు అప్పటించారు. బాలరాజు డిప్యూటీ తహసీల్దార్ నుండి బాధ్యతలను స్వీకరించారు.

## చిన్నారిని బురద నీటిలో ముంచి చంపిన మతిస్థిమితం లేని మేనమామ

**నంగునూర్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :**

మతిస్థిమితం లేని వ్యక్తి తన మేనకోడల్ని బురద నీళ్లలో ముంచి చంపిన సంఘటన మండల పరిధిలోని బద్దిపడగలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మందపల్లి గ్రామానికి చెందిన పిట్టలు పట్టే కులస్తులు మామిడి తోటలు పట్టుకునేందుకు గత కొన్ని రోజుల క్రిత ం బద్దిపడగ గ్రామానికి చెందిన వేముల శ్రీధర్‌రెడ్డికి చెందిన మామిడి తోటను పండ్ల కోసం లీజుకు తీసుకున్నారు. బాలిక అడుకుంటుండగా మేనమామ శ్రీను నాటు వేసిన మాడిలోని బురద నీటిలో ముంచడంతో ఊపిరాడక గజరాతి రాజు సంతోష కూతురైన శిరీష(4) మృతి చెందింది. దీంతో గ్రామస్తులు అతనిని చితకబాది చేతులు కట్టేసి పోలీసులకు సమాచారం అందించారు. శ్రీనుకు సరిగా మతిస్థిమితం లేదని గ్రామస్తులు తెలిపారు. అక్కడికి చేరుకున్న రాజగోపాల్‌పేట ఎస్ఐ భాస్కర్‌రెడ్డి శ్రీనును అదుపులోకి తీసుకున్నారు.


బురద నీటిలో ముంచడంతో మృతి చెందిన చిన్నారి

# విధుల పట్ల నిర్లక్ష్యం...జిల్లా అధికారుల పర్యవేక్షణ కరవు

-కంగ్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల ఇష్టారాజ్యం

**కంగ్టి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**

ప్రభుత్వం ఎన్నో లక్షల రూపాయలు ఖర్చు చేసి పేద ప్రజలకు వైద్యం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ఆసుపత్రిని, ఆసుపత్రిలో డాక్టర్లు, నర్సులను నియమిస్తే కంగ్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు, నర్సులు తమ ఇష్టానుసారంగా ప్రవరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రమైన కంగ్టిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు, నర్సులు వంతుల వారిగా డ్యూటీలకు వస్తు రోగులకు సరైన రీతిలో వైద్యం అందించడం లేదని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. ఆసుపత్రిలో ఫార్మాసిస్టు, రక్త పరీక్ష చేసే వారు ఎవరు కూడా అందుబాటులో ఉండటం లేదని దురుసుగా ప్రవరిస్తున్నారని రోగులు తెలిపారు. ఆసుపత్రిలో రక్త పరీక్షలు నిర్వహించాల్సి వస్తే రోగుల వద్ద డబ్బులు అడుగుతున్నారని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. గతంలో కూడా ఆసుపత్రిలో సిబ్బంది పనితీరుపై ప్రజలు నిలదీశారు. గత కొన్ని రోజుల కిందట జరిగిన కంగ్టి సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డికి ఆసుపత్రి సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి కంగ్టి ప్రజలు తీసుకువచ్చారు. ఎమ్మెల్యే స్పందింస్తూ ప్రజలకు డాక్టర్లు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. ఏమైన సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ విషయమై డాక్టరు నాగమణికి ఫోన్‌లో వివరణ కొరగా ఇప్పటి వరకు అలాంటి సమస్యలు నా దృష్టికి ఎవరు తేలేదని అన్నారు.ఇలాంటి సంఘటనలు మరో సారి జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది గైర్హాజరైతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.



కంగ్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

# లోక్ అదాలత్‌ను విజయవంతం చేసుకుందాం

-పోలీసు అధికారులతో న్యాయమూర్తి సూరి కృష్ణ



పోలీసు అధికారులకు సూచనలు చేస్తున్న సీనియర్ సివిల్ జడ్పి సూరి కృష్ణ

**జహీరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** మార్చి 9న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను జయవంత చేసేలా అధికారులు తమ వంతు సహకారం అందించాలని సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ అన్నారు. శనివారం పట్టణంలోని కోర్టు ఆవరణలో పోలీసు అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సంరదర్భంగా న్యాయమూర్తులు సూరి కృష్ణ, జి అనూషలు మాట్లాడుతూ మండల లీగల్ సర్వీసెస్ కమిటి ఆధ్వర్యంలో మార్చి 9న స్థానిక కోర్టు కాంప్లెక్స్‌లో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ మార్గం ద్వార కుసులు పరిష్కారం అయ్యేలా చూడాలని సూచించారు. రాజీ పడిన కేసులన్నింటిని లోక్ అదాలత్ ద్వార పరిష్కారం చేసుకునేలా బాధితులకు, కక్షిదారులకు అవగాహన కల్పించాలన్నారు. రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకుంటే సమాయం, డబ్బులు ఆదా అవుతాయన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాలోమాన్, వైస్ ప్రెసిడెంట్ మాణెన్న, కార్యదర్శి సంతోష్ కుమార్ సాగర్, డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి, న్యావాదులు, పోలీసు అధికారులు, లీగల్ సర్వీసు సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

### సేవాలాల్ మహారాజ్ పేరిట

## ఎల్‌బి స్టేడియంలో ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్

సైఫాబాద్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: బంజారాల ఆరాధ్య దైవం శ్రీసేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్సీ, టి-పిసిసి రాష్ట్ర నాయకుడు సభావత్ రాములునాయక్ చేపట్టిన సేవాలాల్ మహారాజ్ క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ఉదయం ఎల్‌బి స్టేడియంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ పేరిట రాష్ట్రంలో తొలి సారిగా గిరిజన, లంబాడీ యువతకు క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని చెప్పారు. శని, ఆది, సోమవారాల్లో ఈ టోర్నమెంట్ కొనసాగుతుందని, మొత్తం 16 జట్లు పాల్గొంటున్నాయని, విన్నర్‌కు లక్ష రూపాయలు, రన్నర్‌కు 50 వేల రూపాయలు నగదు బహుమతి ప్రదానం చేస్తామని, ప్రతి ఆటగాడికి సర్టిఫికేట్లు ప్రదానం చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో అన్ని రకాల క్రీడలను నిర్వహిస్తున్నామని చెప్పారు. సేవాలాల్ మహారాజ్ జయంతికి సిఎం రేవంత్‌రెడ్డి సెలవు దినాన్ని ప్రకటించడమే కాకుండా ఉత్సవాలకు ప్రతి ఏడాది ఇచ్చే కోటి రూపాయల నిధులను ఈ ఏడాది రెండు కోట్ల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.శ్రీకాంత్‌గౌడ్, రాజేందర్‌నాయక్, చిన్న శ్రీశైలంయాదవ్, వివిధ శాఖల అధికారులు మోహన్‌సింగ్, కాశీంరామ్‌నాయక్, వెంకట్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం



కంటోన్మెంట్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్తః కంటోన్మెంట్ బోయిన్‌పల్లి న్యూసిటీ కాలనీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం 22వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆలయ చైర్మన్ జంపన ప్రతాప్, ప్రెసిడెంట్ నారాయణ, సలహాదారుడు హరగ పాల్‌ల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యుల ప్రత్యేక ఏర్పాట్లతో అంగ రంగ వైభవంగా పండుగ వాతావరణంలో ప్రారంభం అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆలయ ప్రాంగణంతో పాటు ఆలయ పురవీధులను స్వాగత తోరణాలతో పాటు రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవతామూర్తులు యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ట, పూర్ణాహుతి, ధ్వజారోహణ లాంటి ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ కార్యాక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ దంపతులు, ఆలయ కార్యాదర్శి లక్ష్మణ్ కుటుంబ సభ్యులు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో బీజేపీ నాయకులు కంటోన్మెంట్ ఇంచార్జి శ్రీగణేస్,నరేష్, ఆలయ కమిటీ సభ్యులు జగన్నాథం, రాంమోహన్, సాంబశివరావు, నర్సింగ్‌రావు, పెంటారెడ్డి, యాదయ్య, హన్మంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలతో పేద వర్గాలకు మేలు జరుగుతుంది

**సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని**



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని

బేగంపేట ఫిబ్రవరి 24,ప్రభాతవార్త : ఉచిత వైద్య శిభిరాలతో పేద,మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని,మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు.శనివారం రాంగోపాల్‌పేట డివి జన్ పరిధిలోని కళాసిగూడాలో మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని తలసాని రాంగోపాల్‌పేట మాజీ కార్పోరేటర్ అత్తెల్లి అరుణాగౌడ్‌తో కల్సి ప్రారం భించారు.ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ పేదలు అత్యధికంగా నివసించే బస్తీలలో ఇలాంటి శిభిరాలను మరిన్ని నిర్వహించాలని సూచించారు.వైద్య శిభిరంలోని ప్రతి కేంద్రం వద్దకు వెళ్లి అక్కడికి వచ్చిన వారిని తలసాని ఆప్యా యంగా పలుకరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్లు అత్తెల్లి అరుణా శ్రీనివాస్‌గౌడ్, మల్లిఖార్జున్‌గౌడ్,బీఆర్ఎస్ అద్యక్షులు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, శేఖర్‌గౌడ్, వేణు,శివ,వెంకటేష్,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటినుంచి గచ్చిబౌలిలో ప్రోకబడ్డీ ప్లేఆఫ్స్ పోటీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త: పికెఎల్ పదోసీజన్ ట్రోఫీ తదిపోరుకు సిద్ధమైంది. పన్నెండు వారాల హోరాహోరి పోటీల తర్వాత లీగ్ దశలో అగ్రస్థానంలో నిలిచిన ఆరుజట్లు సోమవారం నుంచి హైదరాబాద్‌లో జరిగే ప్లేఆఫ్స్‌లో తలపడేందుకు సిద్ధమయ్యాయి. హైదరాబాద్ గచ్చిబౌలిలోని జిఎంసీ బాలయోగి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో సోమవారం జరిగే రెండు ఎలిమినేటర్ మ్యాచ్‌లతో కబడ్డీ ఫీవర్ భాగ్యనగరాన్ని ఊపేయనుంది. పట్టిలో మూడోస్థానంలో నిలిచిన దబాంగ్ ఢిల్లీ కెసి ఎలిమినేటర్ 1 పోరులో ఆరోస్థానంలో ఉన్న పట్నా పైరేట్స్‌తో తలపడుతుంది. ఎలిమినేటరన 2లో నాలుగోస్థానంలోని గుజరాత్ జెయింట్స్ ఐదో స్థానం సాధించిన హర్యానా స్టీలర్స్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. ఈనాలుగు జట్లు ఈనెల 28,బుధవారం జరిగే సెమీఫైనల్స్‌లో చోటుకోసం నువ్వానేనా అన్నట్లు తలపడనున్నాయి. లీగ్‌దశలో సత్తాచాటిన పాయింట్ల పట్టికలో తొలిరెండుస్థానంలో నిలిచిన టేబుల్ టాపర్ పునేరి పల్టాన్, రెండోస్థానంలోని జైపూర్ పింక్ పాంథర్స్ ఇప్పటికే సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఈమేరకు శనివారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లీగ్ కమిషనర్ అనుపమ్ గోస్వామి మ్యాచ్‌వివరాలను ఆయా జట్ల ఆటగాళ్లతో కలిసి వెల్లడించారు.

### మేడారం సమ్మక్క సారలమ్మకు నిలువెత్తు బంగారం

## సమర్పించిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : కూకట్‌పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుని 80 కేజీల నిలువెత్తు బంగారం (బెల్లం) తులాభారాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మేడారం సమ్మక్క సారలమ్మలను దర్శించుకోవడం ఆనవాయితిగా వస్తుందని, ఈ సంవత్సరం కూడా దర్శించుకోవడం జరిగిందన్నారు. అమ్మవారల కృపతో కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు జూపల్లి సత్యనారాయణ, దొడ్ల వెంకటేష్‌గౌడ్, నాయకులు మామిడాల రవీందర్‌రెడ్డి తదితరులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## ఘనంగా ఆంజనేయస్వామి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

వివేకానంద నగర్ కాలనీ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : కూకట్‌పల్లి పాపారాయుడు నగర్ కాలనీలోని సంజీవ ఆంజనేయస్వామి ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ నాయకుడు, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శత్రువర్గ భయంకరుడు, రామభక్త పారాయణుడు, సౌమ్యుడు, బుద్ధి, బలం, ధైర్యం ఉన్న ఆంజనేయస్వామిని పూజించడం వల్ల సర్వ భయాలు తొలుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పోరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, వివేకానంద నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, మాధాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్, పార్టీ నాయకులు ప్రసాద్, పోతుల రాజేందర్, కాశినాథ్ యాదవ్, నర్సింగరావు, భాస్కర్‌రెడ్డి, వెంకటరావు, భాస్కరరావు, దేవేందర్‌రావు, తిరుపతిరావు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదానం



చిక్కడపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: మాఘపూర్ణిమ సందర్భంగా శనివారం గాంధీనగర్ డివిజన్‌లోని అశోక్‌నగర్ స్ట్రీట్‌నెంబర్-6లో రేణుక ఎల్లమ్మ దేవాలయంలో వద్ద బిజెపి డివిజన్ నేత హనుమంతు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని బిజెపి ముషీరాబాద్ నియోజకవర్గం అభ్యర్థి పూస రాజు, బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్సవంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో బిజెపి నేతలు నవీన్‌కుమార్, రవికుమార్, స్థానికులు శకుంతల, డి.కె.శ్రీనివాస్, సాయి వరుణ్ పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న కాలేరు వెంకటేష్, విజయ్‌కుమార్‌గౌడ్

## 116 మందికి కళ్యాణలక్ష్మీ, షాదీముబాకర్ చెక్కుల పంపిణీ

హైదరాబాద్, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త: అంబర్‌పేట్ నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శనివారం పలువురు లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈమేరకు శనివారం అంబర్‌పేట్ ఎమ్మార్వో కార్యాలయంలో కార్పొరేటర్లు విజయ్‌కుమార్‌గౌడ్, పద్మ వెంకట్‌రెడ్డి, అమృతలతో కలిసి 11మంది లబ్దిదారులకు 1.6కోట్ల చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో అంబర్‌పేట్ ఎమ్మార్వో వీరాబాయి ,డిప్యూటీ ఎమ్మార్వో సయ్యద్ హాజీ, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా శ్యాంసుందర్



శ్యాంసుందర్‌కు నియామకపత్రం అందిస్తున్న రోహిన్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త: బంజారాహిల్స్ ఇందిరానగర్ బస్తీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చిన్నపట్ల శ్యాంసుందర్ గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈమేరకు శనివారం ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ సి.రోహిన్‌రెడ్డి శ్యాంసుందర్‌కు నియామకపత్రం అందజేశారు. ఈసందర్భంగా రోహిణ్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీకోసం కష్టపడే కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ గుర్తిస్తూనే ఉంటుందని కార్యకర్తలకు ఎప్పటికీ అండగా నిలుస్తుందన్నారు. శ్యాంసుందర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గ్రేటర్ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు సిఎం రేవంత్‌రెడ్డి, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జునఖర్గే,రాహుల్‌గాంధీలకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశానికి, రాష్ట్రానికి సేవలందించాలి

**రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ తనయుడు కోవ రాహుల్**

చిక్కడపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశానికి,రాష్ట్రానికి సేవలందించాలని బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ తనయుడు కోవ రాహుల్ పేర్కొన్నారు. శనివారం చిక్కడపల్లిలోని అభ్యుదయ ఉన్నత పాఠశాలలో సామాజికవేత్త దోనేటి సత్యంతో కలిసి తూఫాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం జరిగింది. నేటితరం యువత ఉద్యోగం, సంపాదనతో పాటు సమాజహిత కార్యక్రమాల్లో పాల్గొనడం మంచి సంప్రదాయమని జరిగింది. ఫౌండేషన్ అధ్యక్షుడు డి.బాలకృష్ణ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో అభ్యుదయ హైస్కూల్ ప్రిన్సిపాల్ శైలజ, చిలుకూరి లలిత, తాడేపల్లి శ్రీనివాస్, బిజెపి ఓబీసీ నాయకులు తొలుపునూరి రమేష్ గౌడ్, లక్ష్మీనారాయణ(బంటి), రవీందర్‌గౌడ్, పిల్లల కుటుంబ సభ్యులు, స్కూల్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కార్మికులకు చీరలు పంపిణీ



హైదర్షాకోట్‌లో పని చేస్తున్న మహిళా పారిశుద్య కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న కార్పోరేటర్ పుష్ప శ్రీనివాస్‌రెడ్డి

నార్సింగి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : హైదర్షాకోట్‌లో పారిశుద్య కార్మికులుగా పని చేస్తున్న మహిళా కార్మికులకు శనివారం కార్పోరేటర్ పుష్ప శ్రీనివాస్‌రెడ్డి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండ,వాన, చలిలను లెక్క చేయకుండా పారిశుద్య కార్మికులు పని చేయడం వల్లనే మన ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటున్నాయన్నారు. వారు ఒక్క వారం రోజుల పాటు పనిని మానేస్తే మన ఇళ్ల పరిసరాలన్నీ, వీధులు, రోడ్లన్నీ దుర్గంధంతో నిండిపోతాయన్నారు. సకాలంలో నీరు, కరెంటు సరఫరా లేక పోవడంతో మనమంతా తీవ్ర ఇబ్బందులు పడుతామన్నారు. కార్మికులను చిన్న చూపు చూడవద్దని, వారిని గౌరవించడం నేర్చుకోవాలని పుష్పారెడ్డి సూచించారు. పారిశుద్య కార్మికులకు చీరలు ఇవ్వడం వలన చాలా సతోషం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు టింకురెడ్డి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీభవాని లింగేశ్వరాలయంలో అన్నదానం

కంటోన్మెంట్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్తః శనివారం పౌర్ణమి సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వార్డు 6 తాడ్‌బండ్ తవాయిపూర్‌లో శ్రీభవాని లింగేశ్వర స్వామి దేవాలయంలో అన్నదాన కార్యాక్రమం జరిగింది. ఈ కార్యాక్రమంలో ముఖ్యఅతిథిగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. శివారెడ్డి, టింకు, సంజయ్, మధు, ప్రవీన్, చిన్న తదితరులు పాల్గొన్నారు.



ఈస్ట్ మారేడుపల్లిలో ఈశ్వరిబాయి వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఆర్‌పిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మహేష్‌బాబు

## షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ చొరవతో అధికారులకు ఓరియంటేషన్ శిక్షణ తరగతులు

**పాల్గొన్న సీనియర్ ఐఏఎస్ అధికారులు శశాంక్ గోయల్, శ్రీధర్, రాహుల్ బొజ్జ**



హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : హాస్టల్ విద్యార్థులకు ఆత్మవిశ్వాసము, చైతన్యమే కొండంత అండ అని సైకాలజీ ప్రొఫెసర్లు అన్నారు. ఇటీవల సంక్షేమ గృహాలలో జరుగుతున్న వరస సంఘటనలపై డాక్టర్ మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ ప్రాంగణంలో షెడ్యూల్ కులాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్ సూచన మేరకు షెడ్యూల్ కులాల అభివృద్ధిశాఖ అధికారులకు ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎంసిఆర్‌హెచ్‌ఆర్డి డైరెక్టర్ జనరల్, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశాంక్ గోయల్ మాట్లాడుతూ ఓరియంటల్ శిక్షణ తరగతులు హాస్టల్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. హాస్టల్ విద్యార్థులకు మానసిక దృఢత్వాన్ని పెంపొందించేందుకు ఒకరోజు శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడాన్ని సాంఘిక సంక్షేమశాఖ అధికారులను అభినందించారు. జిల్లా అధికారులకు జరిగిన ఓరియంటేషన్ శిక్షణ తరగతుల తీరుపట్ల షెడ్యూల్ కులాల అభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ ఎన్.శ్రీధర్, కమీషనర్ రాహుల్ బొజ్జ సంతృప్తి వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం అంతా విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండి వారి బాగోగులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. జిల్లా స్థాయిలో వసతి గృహ సంక్షేమ అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులను సమన్వయ పరిచే విధంగా శిక్షణ తరగతులను నిర్వహించాలని జిల్లా అధికారులను కోరారు. హాస్టల్ విద్యార్థుల విద్య, వైద్యం, ఆరోగ్య సమస్యల విషయంలో ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అడిషనల్ డైరెక్టర్ డి.ఉమాదేవి, జాయింట్ డైరెక్టర్ బి.శ్రీనివాస్‌రెడ్డిలు శిక్షణ తరగతులను ఉద్దేశించి సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యాలయ అధికారులు, సిబ్బంది, తెలంగాణలోని 33 జిల్లా, సహాయ సంక్షేమ, వసతి గృహ సంక్షేమ అధికారులు దాదాపు 100మంది తరగతులకు హాజరయ్యారు. జాయింట్ డైరెక్టర్ బి.శ్రీనివాస్‌రెడ్డి వందన సమర్పణతో అధికారులు ఆసక్తిగా శిక్షణ తరగతులలో పాల్గొనడం మరో విశేషం.

## ఆరోగ్య పరిరక్షణ ఆహార నియమాలే కీలకం



ఎంఎంఎస్ పాఠశాల విద్యార్థులు రూపొందించిన ఫుడ్‌ఫెస్టివల్‌లో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరిరావు, కరస్పాండెంట్ సయ్యద్ ఇమ్రాన్, కో-ఆప్షన్ సయ్యద్ రషీద్ తదితరులు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : విద్యార్థిదశ నుండే ఆరోగ్య పరిరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహణ కీలకమని గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరిరావు అన్నారు. శనివారం ప్రకాశంపంతులునగర్ ఎంఎంఎస్ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన ఫుడ్‌ఫెస్టివల్‌కు ఆయన పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ ఇమ్రాన్‌తో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఆహార నియమ, నిబంధల విషయాన్ని తెలియజెప్పటం ద్వారా మంచి విషయాలను తెలియజేసినట్లు అవుతుందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ ఇమ్రాన్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థుల్లో అన్ని విషయాలతో పూర్తి అవగాహణ కల్పించేందుకు కొత్తకొత్త కార్యక్రమాలతో ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ అధ్యక్షులు దొండేటి విజయరామిరెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్‌రాజ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెట్స్ అసోసియేషన్ (ట్రస్మా)అధ్యక్షులు రామేశ్వర్‌రెడ్డి, శ్రీసాయి విద్యానికేతన్ హైస్కూల్ కరస్పాండెంట్ ఆంజనేయులు, బ్రైట్ హైస్కూల్ కరస్పాండెంట్ వినోద్‌జాదవ్, మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రషీద్, టిఆర్ఎస్ నాయకులు సుంకరి శివ ముదిరాజ్, సాజిద్, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు. అనంతరం అతిథులకు ఎంఎంఎస్ పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ ఇమ్రాన్ శాలువాలతో సత్కరించారు.

## సంత్‌సేవాలాల్ మహారాజ్ జీవితం స్ఫూర్తిదాయకం

**ఎమ్మెల్యే ముఠాగోపాల్**



ప్రసంగిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: సంత్‌సేవాలాల్ మహారాజ్ జీవితం స్ఫూర్తి దాయకం అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. సేవాలాల్ సేన గ్రేటర్ అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్ ఆధ్వర్యంలో శనివారం బాగ్‌లింగంపల్లి లంబాడితండలో బంజారాల ఆరాధ్యదైవం సద్గురు సంత్‌సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలు జరిగాయి. ముఖ్యఅతిథిగా ముఠాగోపాల్, బిఆర్ఎస్‌యువనేత ముఠాజయసింహా, సేవాలాల్ సేన వ్యవస్థాపకుడు భూక్య సంజీవ్‌నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబునాయక్ హాజరై సేవాలాల్ సేవలను కొనియాడారు. గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం లంబాడితండాలను గ్రామపంచాయితీలుగా గుర్తించి వారి సంక్షేమాభివృద్ధికి చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ బిక్షునాయక్, రఘురామ్‌రాథోడ్, రేఖానాయక్, దేవేందర్‌నాయక్, హోబినాయక్, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

## నిర్వహించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని పాపారాయుడు నగర్‌లో గల శ్రీ సంజీవని ఆంజనేయ స్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవంలో శ్రీ సంజీవని ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీసీతారామచంద్ర స్వామి వార్ల కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావును శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే వేదిక పై 300 మంది గంటపాటు ఎలక్ట్రానిక్ కీబోర్డు వాయించి ఏసియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు



ఏసియా బుక్ ఆఫ్ రికార్డు సర్టిఫికెట్లతో చిన్నారులు

తార్నాక, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: ఒకే వేదిక పై 300 మంది విద్యార్థులు గంటపాటు ఎలక్ట్రానిక్ కీబోర్డు వాయించి పాటలు పాడటంతో ఏసియా బుక్ ఆఫ్ రికార్డులో చొటుదక్కించుకున్నారు. యషువా బెత్ హల్లెల్ మినిస్ట్రీస్ విజయవాడ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఈ ఫీట్ సెయింట్ థామస్ చర్చ్ వేదిక అయ్యింది. ఈ ఫీట్ ను ప్రత్యక్షంగా చూసిన ఏసియా బుక్ ఆఫ్ రికార్డు వారు వారికి చోటు కల్పిస్తున్నట్లు పేర్కొంటూ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా హల్లెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు ఆగస్టీన్ దండింగి మాట్లాడుతూ నేడు పిల్లలు వీడియోగేమ్స్, సెల్‌ఫోన్ల బారిన పడకుండా ఉండేందుకు తమ ప్రయత్నంగా ఉచితంగా ఆన్‌లైన్‌లో మ్యూజిక్‌లో శిక్షణనిస్తూ పాటలు నేర్పుతున్నామని చెప్పారు. తాము స్థాపించిన శిక్షణ స్కూల్లో 4000 వేల మందికి పైగా శిక్షణనిచ్చినట్లు చెప్పారు. న్యాయ నిర్ణేత డా. వసుధ అశోక్ పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ హెప్సీబా అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో శైనీ, శ్రీకాంత్ దేవ్, ఎజ్రా శాస్త్రీ, దుష్యంత్, జాన్ విలియమ్స్, డెబొరా, కళ్యాణి, సునిల్‌తో పాటు చిన్నారుల తల్లి,తండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### కోకాపేట్‌లో

## నేడు మల్లన్న కల్యాణోత్సవం

నార్సింగి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : గండిపేట మండలంలోని కోకాపేట్‌లో నేడు మల్లన్న కళ్యాణ మహోత్స వేడుకలు జరుపుతున్నామని యాదవ సంఘం ప్రతినిధి, బిజెపి నార్సింగి మున్సిపల్ అధ్యక్షులు చిక్కిరి బిక్షపతి యాదవ్ తెలిపారు. కోకాపేట్ పుర ప్రముఖులు, యాదవ సంఘంల ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ బ్రమరాంభ క్యాతమ్మ మల్లిఖార్జున స్వామి కళ్యాణోత్సవంను వేద పండితుల మంత్రోచ్చరణలు, మంగళ వాయిద్యాల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆదివారం గంగతెప్ప, అభిషేకం, ఊరేగింపు, జాతర వంటి మహోత్సవాలు జరుగుతాయని, సోమవారం సొడమ్మ అమ్మవారి బోనాల వేడుకలుంటాయని వివరించారు. ఈ వేడుకల్లో భారీ ఎత్తున భక్తజనం పాల్గొని స్వామివారి కరుణా,కటాక్షాలకు పాత్రులు కావాలని బిక్షపతి యాదవ్ కోరారు.

## వైభవోపేతం సద్గురు శ్రీత్యాగరాజ స్వామివారి సంగీత ఆరాధనోత్సవం



కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపక బృందం

మెహిదీపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషాసాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో గుడిమల్కాపూర్‌లోని శ్రీఅన్నమాచార్య ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల సౌజన్యంతో సద్గురు శ్రీత్యాగరాజ స్వామివారి సంగీత ఆరాధనోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి పంచరత్న కీర్తనల గోష్టిగానం నిర్వహించి ఆహుతులను అలరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.వి.రమణమూర్తి, రామ్‌కోఠి త్యాగరాజ ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగ ముతాలిక్, అధ్యాపకులు లావణ్యలత, వాసాగోపినాద రావు, రమణమూర్తి, రాజగోపాలాచారి, జయకుమారాచార్య, జైకిషన్, సి.నాగేశ్వర్‌రావులతో పాటు పలువురు సంగీత అభిమానులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి ఎస్టీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రవినాయక్ నేనావత్



తార్నాక, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: బీజేపీ ఎస్టీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రవినాయక్ నేనావత్ నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి ఉమా శంకర్, ఎస్టీమోర్చ రాష్ట్ర అధ్యక్షుడు డా.కళ్యాణ్ నాయక్ ఉత్తర్వులను జారీ చేశారు. మూడో సారి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తనను నియమించేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌రావులకు కృతజ్ఞతలన్నారు. గిరిజనుల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని చెప్పారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని చెప్పారు.

### బాల్‌మెన్ పోటీలలో

## అంబేద్కర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

చిక్కడపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: ఉస్మానియా విశ్వవిద్యాలయం కాలేజియేట్ బాల్‌మెన్(నెట్‌బాల్) ఛాంపియన్ షిప్ పోటీలలో శనివారం బాగ్‌లింగంపల్లి కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. కాచిగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో అవంతి కళాశాల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన పోటీలలో విజేతలుగా నిలిచిన జట్టుకు బహుమతులు అందించారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాల విద్యార్థులు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో తలపడి 6-5 తేడాతో విజయం సాధించారు. బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల టోర్నమెంట్ కార్యదర్శి డాక్టర్ కె.కృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఎస్.సోమేశ్వర్, ఫిజికల్ డైరెక్టర్ జె.శ్రావణ్ పాల్గొన్నారు. నెట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు ప్రోత్సహించి సహకరించిన యాజమాన్యానికి, డైరెక్టర్, ప్రిన్సిపాల్స్, అడ్మిన్ ఆఫీసర్లకు విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## యోగ, ధ్యానం ద్వారా దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: యోగ, ధ్యానం ద్వారా దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్యపార్కులో వాకర్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ ఆధ్వర్యంలో యోగా, సహజ వైద్య చికిత్స అవగాహన సదస్సు క్లబ్ ప్రధాన కార్యదర్శి బి.వెంకటస్వామి ఆధ్వర్యంలో జరిగింది.

## శ్రీ షిరిడీసాయి దివ్య మందిరంలో ప్రత్యేక పూజలు

**గజ్వేల్, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త):**
గజ్వేల్ పట్టణంలోని శ్రీ షిరిడీసాయి దివ్య మందిరంలో 13వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా సాయినాథునికి అభిషేకం, అలంకరణ చేశారు. శ్రీ సంతోషిమాత భక్తబృందం, సాయిబాబా భక్తబృందం వారు ఆలయంలో కుంకుమార్చన, దీపారాధన నిర్వహించారు. తోట రాజేశ్వరరావు శతగోపం లేదా శతాధి సమర్పించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు పిడిచెడ్ భాస్కర్‌రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**-కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్**



క్రీడాకారులకు టీషర్ట్ అందజేస్తున్న ఎన్‌సి.సంతోష్

**గజ్వేల్, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త):**
యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు సిద్దిపేట జిల్లా ఎన్‌సి.సంతోష్ అన్నారు. శనివారం గజ్వేల్‌లోని ఐఓసి భవనం పక్కన గల మైదానంలో నిర్వహించిన గజ్వేల్ క్రికెట్ లీగ్ (జిసిఎల్) టోర్నీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వం కలుగుతుందని అన్నారు. ఐపిఎల్ తరహాలో గజ్వేల్‌లో జిసిఎల్ టోర్నీ నిర్వహించడం అభినందనీయమన్నారు. గజ్వేల్ క్రికెట్ లీగ్ ఆర్గనైజర్ సూర్య ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ క్రికెట్‌లో ఎన్నో రకాలు ఉంటాయని, గజ్వేల్‌లో మొట్టమొదటిసారి జిసిఎల్ టోర్నీ నిర్వహించడానికి స్పాన్సర్‌గా ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందజేస్తూ యువతకు అండగా నిలుస్తున్న ఎన్‌సి.సంతోష్‌కు ధన్యవాదాలు తెలిపారు. కాగా మొదటి మ్యాచ్‌లో మైనంపల్లి టైగర్స్ టీమ్, సూర్య వారియర్స్ టీమ్ తలపడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు ఆరిఫ్, కొమరవెల్లి ప్రవీణ్, విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు కరీం, బాకి స్వామి, క్రీడాకారులు బొజ్జ రవి, ఖాజాపాషా, భరత్, సాయి, రమేష్, సతీష్ పాల్గొన్నారు.

## బాగారెడ్డిపల్లిలో ఎంపి నిధులతో హైమాస్ లైట్


బాగారెడ్డిపల్లిలో ఎంపి నిధులతో హైమాస్ లైటు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

**జహీరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**
మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు బాగారెడ్డిపల్లి వడ్డెర కమ్యూనిటీ హాల్ వద్ద ఎంపి నిధులతో ఐమాక్స్ లైట్‌ను శనివారం ఏర్పాటు చేశారు. 1 లక్ష ఎంపి నిధులతో ఏర్పాటు చేసిన ఐమాస్ లైటును బిఆర్ఎస్ నాయకులు నామ రవికిరణ్, బండి మోహన్‌లు కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు అశోక్, వెంకట్, శేఖర్, లక్ష్మణ్, నాగేష్, దశరథ్‌లు పాల్గొని లైటు ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిన ఎంపి బిబి పాటిల్, అందుకు సహకరించిన ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, వార్డు మాజీ కౌన్సిలర్ బండి రంగమ్మలకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...


విద్యార్థుల స్వయంపాలన దృశ్యం

**నిజాంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ః**
నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం నాడు స్వయంపాలన దినోత్సవం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఐదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులైన ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులుగా సాత్విక్, జిల్లా విద్యాధికారిగా వేణు, మండల విద్యాధికారిగా సునీల్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులుగా మహేష్, మహిళా ఉపాధ్యాయులుగా శ్రీలత, నిహారిక, హర్షిత, మాధురి, వైష్ణవి, శృతి, వర్ష, శ్రీహాస్యలు వ్యవహరించగా, ఉపాధ్యాయులాగా శ్రీవర్ధన్, దుర్గాప్రసాద్, శ్రీవరుణ్, రంజిత్, వినయ్ తదితరులు పాఠశాల విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల నోడల్ అధికారి ఎస్. యాదగిరి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఎంఆర్‌సి సిబ్బందిలో సంతోష్, ఉపాధ్యాయులు మోహన్, మమత, నవీన్‌రత్నాకర్, శ్రీనివాస్, మమత, సీఆర్‌పి రాజు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు అలవడతాయి

**-పాఠశాల హెచ్‌ఎం రమేష్**

**కొండపాక, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**
విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి స్వయం పరిపాలన ఎంతో ఉపయోగపడుతుందని హెచ్‌ఎం రమేష్ అన్నారు. శనివారం లకుడారం ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు అలవడుతాయన్నారు. పది మందిలో మాట్లాడే విధానం తెలియడంతో పాటు భయం, పిరికితనం తగ్గిపోతుందన్నారు. పలువురు విద్యార్థులు విద్యాధికారులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్య బోధన చేశారు. ఈ సందర్భంగా డిఈఒగా దేవి హర్షిత్, ఎంఈఒగా మనస్విని, హెచ్‌ఎంగా పవన్ వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జె. వెంకటేశం, కవిత పాల్గొన్నారు.


లకుడారం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సం నిర్వహించిన దృశ ం

## జిల్లాలో పదో తరగతి పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**-జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి**


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
పదో తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో పరీక్షల నిర్వహణపై కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షల నిర్వహణ జరుగుతుందన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా రెగ్యులర్ 13897, ప్రైవేటు 6, వొకేషనల్ చెందిన 1661 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పరిధిలోని 80 పరీక్షా కేంద్రాలు ఎంపిక చేశామన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేర్చే విధంగా ఆర్టీసి బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటులో పోలీసు శాఖ సహకరించాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేసుకోవాలని డీఈవో శ్రీనివాస్‌రెడ్డికి సూచించారు. కార్యక్రమంలో పోలీసు,విద్యుత్, ఆర్టీసి, వైద్యాధికారులు పాల్గొన్నారు.

## అంతిమయాత్రకు హాజరైన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు

**-అశ్రునయనాల మధ్య చిలుముల సంతోష్ రెడ్డి అంతిమ యాత్ర**


మాజీ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుని కుమారుడు చిలుముల సంతోష్‌రెడ్డి అంత్యక్రియలకు హాజరైనా ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, మదన్‌రెడ్డి తదితరలు

**కౌడిపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**
గత కొంత కాలంగా కా న్సర్ వా ్యధితో చికిత్స పొందుతూ అకాల మరణం పొంది న మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు చిలుముల వెంకటేశ్వర్లు రెడ్డి తనయు డు చిలుముల సంతోష్ రెడ్డి (29) అంత్యక్రియాలను శనివారం నాడు కౌడిపల్లి స్వగ్రామంలో అశ్రునయనాల మధ్య నిర్వహించారు. చిలుముల సంతోష్ రెడ్డి మరణ వార్తను విని కౌడిపల్లి వాసులు జీర్ణించుకోలేక శుక్రవారం సాయంత్రం నుండి వారి ఇంటి వద్దకు విచ్చేసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. చిలుముల ఆశిరెడ్డి మనవడు సంతోష్ రెడ్డి కాబోయే రాజకీయ యువనేతగా భావించిన కౌడిపల్లి యూత్ సభ్యులు ఆయన భౌతిక కాయం వద్ద రోదించి, సంతోష్ రెడ్డి అమర్‌హై.. అమర్‌హై.. అనే నినాదాలతో చివరి వీడ్కోలు పల్కినారు. సంతోష్‌రెడ్డి అంతిమ యాత్రను తిలకించడానికి గ్రామస్థులు పెద్దఎత్తున తరలి వచ్చి కన్నీటి వీడ్కోలు తెలిపారు. సంతోష్ రెడ్డి అకాల మరణానికి సంతాప సూచకంగా కౌడిపల్లి గ్రామంలో వ్యాపారస్థులు స్వచ్ఛందంగా తమ దుకాణాలను బంద్ చేసి, శ్రద్ధాంజలి ఘటించారు.

**సంతోష్‌రెడ్డి అంతిమ యాత్రకు ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యేలు, ప్రముఖులు హాజర్**
మాజీ ఎమ్మెల్యే సోదరుడి కుమారుడి మరణ వార్త విని ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా నలుమూలల నుండి పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు హాజరైనారు. వారిలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మెదక్ నుండి పద్మాదేవేందర్ రెడ్డి, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్య తుముకుంట నర్సారెడ్డి, నర్సాపూర్ కా ంగ్రెస్ పార్టీ ఇంచా ర్జి ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ నాయకురాలు చిలుముల సుహా సిని రెడ్డి, నర్సాపూర్ మున్సిపాల్ చైర్మెన్ దుర్గప్పగారి అశోక్‌గౌడు, జిల్లా కోఆప్షన్ మెంబర్ మన్సూర్ అలీ, జిల్లా గ్రంధాలయ సంస్త మాజీ చైర్మెన్ చంద్రాగౌడు, కౌడిపల్లి కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ హైమద్, చిలిపిచెడ్ మాజీ జెడ్పిటీసి సభ్యులు చిలుముల శేషసాయి రెడ్డి, కౌడిపల్లి మాజీ ఎంపిపి చిలుముల పద్మ నర్సింహ్మారెడ్డి, జిల్లా ఆర్యవైశ్య సంఘ కార్యవర్గ సభ్యులు కౌడ శ్రీనివాస్ గుప్తా, టిఆర్ఎస్ నాయకులు నవీన్ రావు, కాంతరావు, కాంగ్రెస్ పిసిసి కార్యవర్గ సభ్యులు పాషా, మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి శ్రీనివాస్ రావు, కౌడిపల్లి పాషా, చంద్రం క్రిష్ణాగౌడు, బిజేపి జిల్లా ఉపాధ్యక్షులు ఖాజీపేట రాజేందర్ తదితరలు హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించి, తమ ప్రగాఢ సంతాపాని తెలియజేశారు.

## క్రమశిక్షణతో చదివితే ఉత్తమ పలితాలు సాధిస్తారు : గురుకులాల ఆర్‌సిఒ నిర్మల


మినరల్‌వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఆర్‌సిఒ నిర్మల

**కొండపాక, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**
శ్రద్దతో క్రమ శిక్షణతో ప్రతి రోజు చదివితే ఏలాంటి సజెక్ట్ అయిన త్వరగా అర్థమవుతుందని గురుకులాల రిజినల్ కో ఆర్డినేటర్ నిర్మల అన్నారు. శనివారం కొండపాక మండలం దుద్దెడలోని గురుకుల పాఠశాలను అమె సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో మాట్టాడారు.పరీక్షల కోసమే చదవడం కాదు జ్ఞానం పెంపొందించుకోవడానికి చదవాలని సూచించారు. సజెక్ట్‌లను ప్రతి రోజు క్రమం తప్పకుండా చదివితే పరీక్షల సమయంలో ఒత్తడికి గురికాకుండా ఉత్తమ పలితాలను సాధించవచ్చునన్నారు.చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని తెలిపారు. అంతకు ముందు మానకొండూరు నియోజకవర్గం అన్నారం గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త క్రిష్ణారెడ్డి సహకరంతో పాఠశాలలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను అమె ప్రారంభించారు. దాత ఉదారత్వానికి అమె కృత జ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపల్ నర్సింహచారి మాట్లాడుతూ తనకున్న పాత పరిచయం వల్ల క్రిష్ణారెడ్డిని వాటర్ ప్లాంట్ కావాలని అడిగిన వెంటనే స్పంచదించి అయన రూ॥ 1.50 లక్షలు అందించి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేచించారని తెలిపా రు. అర్‌సిఒ, ప్రిన్సిపల్ లు దాతను అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షుడు చిట్యాల నర్సింలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ఉచిత వైద్య శిభిరం**
అదే విధంగా పాఠశాలలో విద్యార్థులకు అర్‌బిఎస్‌కె వైద్య బృందం విద్యార్థులకు వైద్య పరీక్షలు డాక్టర్ జహీరుద్దీన్ అధ్వర్యంలో వైద్య సిబ్బంది రంజిత్ కుమార్, శ్వేత, విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత గుర్తింపు కోసం ఈ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

## రైతులపై కాల్పులు అమానుషం..

**ఈ నెల 26న ధర్నాను విజయవంతం చేయాలి**

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలమల్లేష్**

**తాండూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** రైతులపై కాల్పులు అమానుషమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలమల్లేష్ అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో రైతాంగానికి సంబంధించిన వివిద సమస్యల పరిష్కారం కోసం కేంద్ర కార్మిక సంఘాలు, కిసాన్ మోర్చా సంయుక్తంగా నిర్వహిస్తున్న పోరాటాలకు సంఘీబావంగా ఫిబ్రవరి 26న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు చేపట్టనున్న ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం తాండూరులో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశానికి బాలమల్లేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వ హయాంలో వ్యవసాయరంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించి తీవ్ర సంక్షోభంలోకి నెట్టి వేశారని ఆరోపించారు. దైశంలోని రైతాంగం సమస్యలను పరిష్కరించాలని, నల్లచట్టాలను రద్దు చేయాలని రైతులు పోరాటం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం రైతులపై దాడులు చేస్తూ.. కాల్పులు నిర్వహిస్తూ ప్రాణాలను తీస్తుందని మండిపడ్డారు. రైతులపై కేంద్ర ప్రభుత్వం జరిపిన కాల్పులకు నిరసనగా ఫిబ్రవరి 26న తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇందనూర్ బషీర్,ఫీర్ మహ్మద్, వెంకటేష్, మునీర్ అహ్మద్, రవీందర్,శ్యాంసుందర్,అబ్దుల్లా, రాజు, అనంతయ్య,నసీమాబేగం పాల్గొన్నారు.

## చీకటి వేంకటేశ్వరస్వామి దయతో ప్రజలంతా సుఖంగా ఉండాలి

**కందుకూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** చీకటి వెంకటేశ్వరస్వామి కరుణా కటాక్షాల వలన ప్రజా జీవనం సుఖ సంతోశాలతో పాడిపంటలు నిత్యకళ్యాణం పచ్చని తోరణంలా కళకళ లాడాలని మాజీ శాసనసభ్యులు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రేస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి దేవదేవున్ని వేడుకున్నారు. శనివారం మండల పరిదిలోని పులిమామిడి గ్రామంలోని చీకటివెంకటేశ్వరస్వామి దేవాయ ప్రాంఘనంలో జరిగిన స్వామివార్ల కళ్యాణ మహోత్సవం జరిగింది ఈ కార్యక్రమంలో స్తానిక పార్టీ నాయకులతో కాలిసి పాల్గొన్న కళ్యాణవేడుకలలో పాల్గొని స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అయనకు అలయకమిటీ ఘనంగా సన్మానించారు. అనంతరం అయన మాట్లాడుతు 10 సంవత్సరాల కాలంగా పాలకుల నిరాదరణకు గురైన తెలంగాణ విముక్తి లబిం చిదని కాంగ్రేస్ పార్టీని గెలిపించుకున్నారన్నారు. నేదు తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన సాగుతుందని దేవదేవుని దయ వలన ప్రజలకు జనరంజక పాలన అందించడానికి కాంగ్రేస్ ప్రభుత్వ పాలనలో ప్రజలంతా సుఖంగా ఉండాలని రాష్ట్రం అన్ని రంగాలలో ప్రగతి పధాన సాగుతుందని పేర్కోన్నారు. కార్యకర్తలు నాయకులు ప్రజలు అందుబాటులో ఉం డి ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను చేరేవిదంగా సేవలు అందించాలని సూచించారు.

### రాబోయే రోజుల్లో మరింత వృద్ధి సాధిస్తుంది

శామిర్‌పేట ఫిబ్రవరి24,ప్రభాతవార్త : ప్రముఖ సంస్థ థీం కిక్‌పిక్చర్స్ లిమిటెడ్ బోనస్ ఇష్యూ,స్టాక్ స్పిట్‌ను పరిశీలిస్తోంది.రెగ్యులేటరి ఆమోదాలు,వాటాదారుల ఆమోదానికి లోబడి బోనస్ షేర్లు స్టాక్ స్పిట్‌ను పరిగణనలోకి తీసుకుని ఆమోదించడానికి డైరెక్టర్ల బోర్డు సమావేశం మార్చి1న జరగనుంది.ఇప్పటికే ఉన్న వాటాదారులకు రివార్డ్‌తో పాటు,బోనస్ పనితీరు ,వాటాదారులకు విలువను తిరిగి ఇవ్వాలనే నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.మేనేజర్ విమల్ కుమార్ లాహోటి మాట్లాడుతూ...రాబోయే రోజుల్లో వృద్ధి మరింత సాధిస్తుందని అన్నారు.

## కార్మికులు ఉచిత లేబర్ కార్డుల పంపిణీని సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీపీ

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త:** కార్మికులు ఉచిత లేబర్ కార్డు కొరకు దరఖాస్తులు అందజేయాలని ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్‌లో వైయస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో కార్మికులకు ఉచితంగా లేబర్ కార్డుల పంపిణీకి శనివారం దరఖాస్తులను స్వీకరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కార్డుల పంపిణీ ద్వారా ఏన్నో ప్రయోజనాలు చేకూరుతాయని అన్నారు. ప్రమాదవశాత్తూ మరణిస్తే రెండు లక్షల ఉచిత భీమా సౌకర్యం ఉందని తెలిపారు. ఈ కార్డు ద్వారా విద్య కొరకు, ఆడపిల్ల పెండ్లి కొరకు ఎంతో సహాయం అందుతుందని అన్నారు. తమ ట్రస్టు ఆధ్వర్యంలో కార్మికులకు ఉచితంగా లేబర్ కార్డుల దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నూతన ఆవిష్కరణలు భవిష్యత్ తరాలకు అవసరం

**విద్యా సంస్థల వైస్ చైర్మెన్ గగణ్‌దీప్ సింగ్ కోహ్లీ**

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్తం:** నూతన ఆవిష్కరణలు భవిష్యత్ తరాలకు ఎంతో ఆవసరమని తద్వార విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను బయటికి తీసుకరావచ్చుని గురునానక్ విద్యా సంస్థల వైస్ చైర్మెన్ గగణ్‌దీప్ సింగ్ కోహ్లీ అన్నారు. కారి మోటార్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 11వ జాతీయ స్థాయి గో కార్ట్ డిజైన్ చాలెంజ్‌లో టిఎస్ఐ వారి శిక్షణ, మార్గదర్శకంలో మెకానికల్ బ్రాంచ్ విద్యార్థులు ఈవి వేరియంట్‌లో మూడవ స్థానం, సివి వేరియంట్‌లో 6వ స్థానం సాదించడంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జాతీయ స్థాయిలో తమ విద్యాస్థల విద్యార్థులు పాల్గొని ఆవిష్కరణల ద్వార ప్రతిభను ప్రదర్శిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి ఆవిష్కరనలకు తమ వంతు సహాయం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. విద్యార్థులు ఎల్లప్పుడు నూతన ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని అధ్యాపకులు కూడ అందుకు కృషి చేయాలని సూచించారు. గెలుపొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఎండి హెచ్ఎస్ సైని, ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి, డైరక్టర్ డాక్టర్ వెంకటరావు, పార్థసారధి, తదితరులున్నారు.

## ఆరోగ్య ఉప కేంద్రానికి సామాగ్రి అందజేత

**మేడ్చల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ః** పేద ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలి, అందుకు అవసరమైన సహకారం చేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని గౌడవెల్లి గ్రామ మాజీ సర్పంచ్, ఈశ్వర చంద్ర ఫౌండేషన్ చైర్మన్ సురేందర్ ముదిరాజ్ అన్నాడు. మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి ఈశ్వర చంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 1 లక్ష విలువ గల ఫర్నిచర్‌ను సురేందర్ ముదిరాజ్ అందజేశాడు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశ్యంతో తన వంతు సహకారంగా ఉప కేంద్రానికి అవసరమగు సామాగ్రిని అందజేశానని ఆయన తెలిపాడు. ఆరోగ్య ఉప కేంద్రానికి వచ్చే రోగులకు ఇబ్బంది లేకుండా పరీక్ష లు, వైద్య సేవలు అందించాలని ఆయన ఆరోగ్య సిబ్బందిని కోరాడు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పెం టమ్మ, నాయకులు భగవాన్ దాన్, సత్తిరెడ్డి, వినోద్ గౌడ్, గోపాల్, మురళీ గౌడ్, ప్రభాకర్, రాజు గౌడ్, హరిశంకర్, రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ నూతన సిఐకి సన్మానం

**మేడ్చల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ః** మేడ్చల్ నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణను రజక సంఘం నేతలు సన్మానించారు. మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లోని సిఐని ఆయన చాంబర్‌లో కలిసిన నేతలు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక సంఘాల జేఏసీ చైర్మన్ పంజాగారి అంజనేయులు, తెలంగాణ రజక సంఘాల ఉద్యోగ సంఘాల చైర్మన్ జయరాం,నాయకులు పాల్గొన్నారు.

## వనదుర్గమాతను దర్శించుకున్న డిఎస్‌పి


వనదుర్గా మాతను దర్శించుకున్న డిఎస్‌పి రాజేష్

**పాపన్నపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**
ఏడుపాయల్లో స్వయంభూవుగా కొలువున్న శ్రీ వనదుర్గ భవాని మాతను శనివారం డిఎస్‌పి డి రాజేష్ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న డిఎస్‌పి ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా డిఎస్‌పి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు డిఎస్‌పికి ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి పర్వదినాలను పురష్కరించుకుని ఆలయ పరిసరాల్లో చేస్తున్న ఏర్పట్లను డిఎస్‌పి పరిశీలించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ఉన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరి


దోంగలు చోరి చేసిన ఇంటిని పరిశీలిస్తున్న ఎస్ఐ నారాయణగౌడ్

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**
తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని దోంగలు చోరి చేసిన సంఘటన మండల పరిధి గవ్వలపల్లిలో శనివారం నాడు చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి గ్రామంలోని కమిటీ హాల్‌లో ఉంటున్నాడు. శనివారం సాయంత్రం కమిటీ హాల్‌కు తాళం వేసి కొర్విపల్లిలోని బందువుల ఇంటికి వెళ్లి శనివారం ఉదయం తిరిగి రాగా కమిటి హాల్ తాళం పగులకోట్టి ఉండటంతో అనుమానం వచ్చి చూడగా అర తులం బంగారం, ఇంటి నిర్మాణానికి తెచ్చిన రూ. 50వేల నగదును గుర్తు తెలియని దోంగలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. బాధితుడు శ్రీనివాస్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### ఎమ్మెల్యే లాస్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సునీతారెడ్డి


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎమ్మెల్యే లాస్య కుటుంభ సభ్యులను పరామర్శిస్తున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి

**నర్సాపూర్ ,ఫిబ్రవరి 24.ప్రభాతవార్త:**
పటాన్ చెరు సమీపంలోని ఓ ఆర్ఆర్ పై జరిగిన రోడ్డు ప్రమాదంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి చెందగా ఆమె కుటుంభ సభ్యులను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి అతి చిన్న వయస్సులో ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మరణం చెందడం బాధకరమన్నారు. ఈ మేరకు ఆమె మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కుటంభ సభ్యులను ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఓదార్చి మనోధైర్యం కల్పించారు.

### రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి...ఇద్దరికి తీవ్ర గాయాలు

**కొండపాక, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**
టివిఎస్‌ను లారీ ఢీకొటడంతో బాలుడు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన రాజీవ్ రాహదారి పై కొండకండ్ల గ్రామం వద్ద శనివారం చోటు చేసుకుంది. కుకునూరుపల్లి పోలీసులు తెలిపిన వివరాలు. జగదేవ్‌పూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి రాములు అతని భార్య లక్ష్మి, మానవడు సాత్విక్‌లు ఉదయం తన టివిఎస్ పై కొండపాక మండలం నాగిరెడ్డిపల్లిలో బందువుల అంత్య క్రియల కోసం వెళ్తు గొల్లపల్లి నుండి వచ్చి రాజీవ్ రహదారి వద్ద సిద్దిపేట వైపుకు తిరుగుతుండగా అదే సమయంలో సిద్దిపేట వైపు నుండి వచ్చిన లారీ అతి వేగంగా వచ్చి ఢీ కొనడంతో టివిఎస్ పై ఉన్న ముగ్గురి వ్యక్తులకు తీవ్ర గాయాలు కాగా వారిని చికిత్స కోసం గజ్వేల్ అసుపత్రికి తరలించినట్లు తెలిపారు. చికిత్స పొందుతూ సాత్విక్ మృతి చెందగా, రాములు పరిస్థితి విషమంగా ఉండడంతో అర్‌విఎం అసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు వివరించారు. ఎస్ఐ మాట్లాడుతూ లారీ అతి వేగంగా, అజాగ్రత్తగా నడిపిన లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని చర్యలు తీసుకుంటామని వివరించారు. తీవ్ర గాయాలైన రాములు కుమారుడు గొల్లపల్లి రవీందర్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు అయన వివరించారు.

### బ్రహ్మోత్సవాలలో పాల్గొననున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరేష్**

**కేశంపేట్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త** కేశంపేట్ మండల పరిధిలోని పోమాల్‌పల్లి, కొండారెడ్డిపల్లి గ్రామాల మధ్యలో వెలసిన శ్రీవేం కటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, జడ్పిటిసి విశాల శ్రవణ్‌రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లె ఆనంద్‌కుమార్‌లు ముఖ్య అతిధి లుగా విచ్చేయుచున్నట్లు కాంగ్రెస్ పార్టీ కేశంపేట్ మండల అధ్యక్షుడు గూడ వీరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున కేశంపేట్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు మహిళా నాయకులు, యువజన సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

### ఎంఈవో అసంబంధ విధానాలు సరికాదు

**బంట్వారం, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త) :** మండల ఎంఈవో చంద్రప్ప అసంబంధ విధానాలు సరికావని మండల టియుటిఎఫ్, పీఆర్‌టియు సంఘాల అధ్యక్షులు బి సుదర్శన్, సతీష్‌లు వాపోయారు. శనివారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో ఎంఈవో అవలంబిస్తున్న విధానాలు ఉపాధ్యాయులను గందరగోళానికి గురి చేస్తున్నాయని చెప్పారు. గుజరాత్ లో నిర్వహించిన శిక్షణ తరగతులకు మండలంలోనే అతి తక్కువ సీని యారిటీ ఉన్న ఉపాధ్యాయున్ని పంపడం చేస్తె, ఎంఈవో తన ఇష్టమెన వారిని పంపినట్లు తెలుస్తుందన్నారు. ఇది పూర్తిగా నిబంధనలకు విరుద్ధమని, దీనిపై జిల్లా అధికారులకు సైతం ఫిర్యాదు చేస్తామన్నారు. ఇదే కాక గతంలో సైతం ఒక మండల ఉపాధ్యాయ సంఘం అధ్యక్షు డిని రిసోర్స్‌పర్సన్‌గా నియమించడం వెనక ఆంతర్యమేమిటని వారు ప్రశ్నించారు. ఇవే కాతాను విధులకు వస్తుంటే ప్రతి రోజు ఎదో ఒక ఉపాధ్యాయుని తన వెంట తిప్పుకోవడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు తమ సమస్యలేమైనా ఉంటె చెప్పుకోవాలన్న సకాలంలో ఫోన్ కాల్స్‌కు స్పందిచడం లేదని వారు వాపోయారు. ప్రధానోపాధ్యాయుల సమావేశాలు సైతం నిర్వహించడం లేదన్నారు. ఏవైనా సామస్యలు అడిగిన తనకు తెలియదు, పై అధికారులకు అడగాలని సలహాలిస్తారన్నారు. తనకు ఎలాంటి బాధ్యత లేదని సమాధానం ఇస్తుంటారని చెప్పుకొచ్చారు. దీనిపై జిల్లా అధికా రులు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా తిరుపతిరెడ్డి



మాజీ మంత్రి చంద్రశేఖర్‌రావును సన్మానిస్తున్న మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**
జహీరాబాద్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్‌గా మండలంలోని మెటల్‌కుంట గ్రామానికి చెందిన గుండంగారి తిరుపతిరెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. గుండంగారి తిరుపతిరెడ్డి గతంలో మెటల్‌కుంట గ్రామ సర్పంచ్‌గా 5 సంవత్సరాలు గ్రామానికి సేవలు అందించారు. గత 5 సంవత్సరాలుగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పార్టీ అభ్యున్నతికి తన వంతు సేవలు అందిస్తున్నారు. ఇటీవల ముగిసిన శాసన సభ ఎన్నికల్లో మెటల్‌కుంట గ్రామంలో 1676 ఓట్లు పోలవగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్‌కు 898ఓట్లు బిఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావుకు 665 ఓట్లు పోలయిన విషయం పాఠకులకు విధితమే. గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థికి 233 ఓట్లు అధికంగా పోలయ్యేలా తిరుపతిరెడ్డి అందించిన సేవలకు నిదర్శనంగా చెప్పవచ్చు. ఇదిలా ఉండగా మార్కెట్ కమిటి వైస్ చైర్మన్‌గా అవకాశం కల్పించిన మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ చీఫ్ కో-ఆర్డినేటర్ ఆగమ డాక్టర్ చంద్రశేఖర్‌రావును పార్టీ మండల అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మర్యాద పూర్వకంగా కలుసుకునిశాలువాతో సన్మానించి పూల బోకేను అందించారు.

### చెరువు పరిసరాలను పరిశుభ్రం చేయించిన కార్పొరేటర్



రామసముద్రం చెరువు పరిసరాలను పరిశుభ్రం చేయిస్తున్న కార్పొరేటర్ పుష్ప

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ రామచంద్రారెడ్డ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ వెనుకాల గల రాయసముద్రం చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ పరిసరాలను కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేస్ శనివారం పరిశుభ్రం చేయించారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్‌పై పిచ్చి మొక్కలు మొలవడం, చెత్తా చెదారంలో విష పురుగులు సంచరిస్తూ ఉండటంతో కాలనీ వాసులు సమస్యను కార్పొరేటర్ పుష్పనగేష్ దృష్టికి తీసుకుపోగా స్పందించిక కార్పొరేటర్ శనివారం ఇరిగేషన్ అధికారులతో కలిసి చెరువు పరిసరాలను పరిశీలించి వాకింగ్ ట్రాక్‌పై వాకింగ్‌కు అనకూలంగా ఉండేలా పరిసరాలను హిటాచి యంత్ర సహాయంతో పరిశుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాయసముద్రం మినీ ట్యాంక్ బండ్‌గా రూపురేఖలు మార్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు జగన్నాథ్‌రెడ్డి, తిరుమల గౌడ్ అధికారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

### మంత్రిని సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్



మంత్రి దామోదర్ రాజనర్సింహాను సన్మానిస్తున్న మార్కెట్ కమిటి చైర్మన్ సాయి చరణ్ (చిత్రంలో మాజీ మంత్రి చంద్రశేఖర్)

**జహీరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**
జహీరాబాద్ మార్కెట్ కమిటి చైర్మన్‌గా నియమితులైన ఆగమ సాయి చరణ్ ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహాను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. మార్కెట్ కమిటి చైర్మన్‌గా అవకాశం కల్పించడం పట్ల సాయి చరణ్ మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి, జహీరాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి చీఫ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ ఉన్నారు.

### తారా అధ్యాపకురాలకి మ్మాన్ నిధి పురష్కారం



తారా అధ్యాపకురాలికి భారత్ సమ్మాన్ నిధి పురష్కారం

**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**
సంగారెడ్డి పట్టణంలోని తారా ప్రభుత్వ కళాశాల (ఎ) అధ్యాపకురాలు వృక్షశాస్త్ర విభాగ అధిపతి, అసోసియేటివ్ ప్రొఫెసర్ డాక్టర్ విజయకు జాతీయ స్థాయి భారత సమ్మాన్ నధి పురష్కారం అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెఎస్ఎస్ రత్న ప్రసాద్ తెలిపారు. విద్యారంగంలో విశేష కృషి చేసినందుకు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు ఇన్టిట్యూట్ ఫర్ సోషియల్ రిఫార్మ్ అండ్ హెయ్యర్ ఎడ్యూకేషన్ వారు న్యూఢిల్లిలో ఢిల్లి విధాన సభలో జరిగిన కార్యక్రమంలో ఢిల్లి విధాన సభ స్పీకర్ శ్రీరాం నివాస్ గోయల్ అధ్యాపకురాలికి జాతీయ స్థాయి పురష్కారం అందించి అభినందించినట్లు ప్రిన్సపాల్ పేర్కొన్నారు. కళాశాల అధ్యాపకురాలు పురష్కారం అందుకోవడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృంధం, విద్యార్థులు డాక్టర్ విజయను ప్రత్యేకంగా అభినందించారు.

### చెక్‌డ్యాంను పరిశీలించిన అధికారులు

**సిర్గాపూర్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** నల్లవారు ప్రాజెక్టు నుంచి నీరు వృధా కాకుండా నిర్మిస్తున్న చెక్ డ్యాంలు అధికారులు శనివారం పరశీలించారు. మండల పరిధిలోని సుల్తానాబాద్ గ్రామ శివారులో నల్లవాగుపై 746 మిలియన్ క్యూబిక్ అడుగుల సమార్థ్యంతో జాలశయాన్ని నిర్మించారు. ఎగువ భాగంలో అధిక వర్షాలు కురిసినప్పుడు ప్రతి సంవత్సరం 2 టిఎంసిల నీరు వృధాగా పోతుండటంతో నీటిని అరికట్టేందుకు 2 చోట్ల వాగుకు అడ్డంగా అడ్డుకట్ట వేసి చెక్ డ్యాంలను నిర్మిస్తున్నామని అధికారులు వివరించారు.



సుల్తానాబాద్‌లో చెక్‌డ్యాం నిర్మాణాన్ని పరిశీలిస్తున్న అధికారులు

# సర్కార్ దవాఖానాలో ప్రైవేట్ ల్యాబ్‌ల గోల !?

**-ల్యాబ్‌లతో ప్రభుత్వ దవాఖానాల మిలాఖత్‌తో ఈ దందా !**

**హుస్నాబాద్, ఫిబ్రవరి24, ప్రభాతవార్త**
ప్రభుత్వ దవాఖానాలో సామాన్య రోగులకు పైసాఖర్చు లేకుండా ఇంటికి పంపించేలా వ్యవహరించాల్సిన ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. ఒకవైపు గర్భిణీస్త్రీలకు ఎలాంటి శస్త్రచికిత్సలు లేకుండానే ప్రసవం చేయాలనే ప్రభుత్వ నిబంధనతో సర్కార్ దవాఖానాల బాటపడుతున్న పేద రోగులకు ఆసుపత్రులు చుక్కలు చూపిస్తున్నాయి. గర్భిణీస్త్రీలకు ఆపరేషన్ లేకుండానే ప్రసవం చేస్తున్న ఆసుపత్రులు పుట్టిన పసిగుడ్డులకు మాత్రం పసకలు (జాండిస్) ఉన్నాయంటూ వారిని అంటే రోగుల కుటుంబీకులను ప్రైవేట్‌లాబ్‌లకు తరలించి సొమ్ములు దండుకుంటున్నారని ఆరోపణలు వినవసునతన్నాయి. వాస్తవానికి పుట్టిన పసిగుడ్డుకు నిజంగా వారం రోజుల వరకు పసకలు సాధరణంగానే ఉంటాయని ఇందుకు ఎలాంటి పరీక్షలు లేకుండానే వారిని ఉదయం పూట సూర్య రశ్మికి చూపాలని చెప్పాల్సిన వైద్యులు వారిని భయభ్రాంతులకు గురి చేసేలా ప్రైవేట్‌లాబ్‌లకు తరలించి పరీక్షలు చేయించి అందినకాడికి దోచుకుతింటున్నారు. ఇదిలా ఉండగా హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్న పిల్లలకు వైద్యపరీక్షలు నిర్వహించేందకు ఎలాంటి వైద్యాధికారి ఇక్కడ లేకపోవడంతో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్యులు ఈ తతంగానికి పాల్పడుతూ ప్రైవేట్‌లాబ్‌లతో కుమ్మక్కై పర్సంటేజీల సొమ్ములు దండుకుంటున్నారు. ఈ వియంపై కూడా తెలంగాణ ప్రభుత్వం సామాన్య రోగులకు న్యాయం చేసేలా అరికడుతూ ప్రభుత్వ వైద్యులతో మిలాఖత్ అయిన ప్రైవేట్‌వారి బారిన పడకుండా రక్షించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఇదిలా ఉండగా హుస్నాబాద్ పట్టణంలో ఈ ప్రవేట్‌లాబ్‌ల తీరుపట్ల కూడా పలు ఆరోపణలు ఉన్నాయి. ఇవన్నిటిపై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాల్సిన అవసకం ఉందని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**-హుస్నాబాద్‌లో నర్సింగ్‌హోంలుగా మారిన రక్తపరీక్ష కేంద్రాలు**

**-అరకొర చదువులతో అమాయకుల వద్ద దండిగా దండుకుంటున ఫీజులు**

మలం మూత్రం రక్త పరీక్షలు నిర్వహించాల్సిన పరీక్ష కేంద్రాలు రోగులతో ప్రస్తుతం నర్సింగ్‌హోం ఆసుపత్రుల అవతారమెతుత్తున్నాయి. ఇటీవలి కాలంలో హుస్నాబాద్ పట్టణంలో యధేచ్ఛగా సాగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. అరకొర చదువులతో రక్త పరీక్ష కేంద్రాల్లో అసలు ఎలాంటి పాథాలాజీ చదువుకోనివీరు వచ్చీ రాని చదువులతో రోగులను పీల్చిపిప్పి చేస్తూ వేల రూపాయలను దండుకుంటున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి,. ఈ పరీక్ష కేంద్రాల్లో చేతికి సూది గుచ్చడంతో పాటు సైలెన్ ఎక్కించడం చేస్తూ అమాయక రోగులకు అతిగా పరీక్షల



హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి దృశ్యం

పేరిటచేయిస్తూ వారి నుండి వేలకు వేలు ఫీజులను వసూలు చేస్తున్నాట్లు ఆరోపిస్తున్నారు. దీంతో పాటు సామాన్యులకు అధికంగా మందులు ప్రిస్కిప్షన్ రాసిస్తూ ఆరోగ్యం మరింత క్షీణించేలా చేస్తున్నారని చెబుతూ ఇప్పటికైనా వైద్యశాఖాధికారులు ఈ అంశంపై ఈ అక్రమ రక్తపరీక్ష కేంద్రాలపై దృష్టి పెట్టి దాడులు నిర్వహించి అరికట్టేందుకు ప్రజల ఆరోగ్యం కోసం అధికారులు తోడ్పాటునందించాలని సామాన్యులు వేడుకుంటున్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలను వైభవంగా జరుపుకుందాం

**-భక్తులకు ఇబ్బందులు కల్గకుండా చూసుకోవాలి**

**-కో ఆర్డినేట్ సమావేశంలో ఆర్‌డిఓ రాజు**

**ఝరాసంగం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**
రానున్న మహాశివరాత్రి ఉత్సవాలను పురష్కరించుకుని మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతికి సంగమేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ప్రశాతంగా దైవ దర్శనం చేసుకునేలా తగు ఏర్పాటు చేసి ఉత్సవాలు వైభవంగా ముగిసేలా ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని ఆర్‌డిఓ ఎస్ రాజు అన్నారు. శనివారం కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో ఆయా శాఖల అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ మాట్లాడుతూ ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, శివస్వాములకు ప్రత్యేక క్యూలైన్లు, ప్రత్యేక ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. తాగునీటి వసతి ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేక పోలీసు కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని, దొంగల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సమస్య తలెత్తకుండా చూడా లన్నారు. వైద్య శిబిరం, అంబులెన్స్ సర్వీస్, ఆర్టీసి ప్రత్యేక బస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శివరాజ్, తహాసీల్దార్ సంజీవరావు, ఎంపిడిఓ శ్రీపాద సుధాకర్‌చారి, ఎసై రాజేందర్‌రెడ్డి, అగ్ని మాపక ఎస్ఐ ప్రశాంత్, వైద్యాధికారి రమ్య, విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ అస్మద్దీన్, రమేస్, ఏడి భిక్షపతి, ఎంపిపి అధ్యక్షులు దేవదాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు హన్మంతరావు పాటిల్, జడ్పీటిసి సభ్యులు వెన్నెల నరేష్, ఆలయ కమిటి మాజీ చైర్మన్ నీలా వెంకటేశం, రుద్రయ్యస్వామి, ఆలయ ఈఓ శశిధర్, జూనియర్ అసిస్టెంట్ శివకుమర్, అధికారులు పాల్గొన్నారు.



కేతకి ఆలయంలో కో-ఆర్డినేట్ సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఓ ఎస్ రాజు

### ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పాలన దినోవత్సం



స్వయం పరిపాలనలో పాల్గొన్న విద్యార్థులు

**మిరుదొడ్డి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని మిరుదొడ్డి బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తోటి విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్య బోధన చేశారు. డీఈఓగా తోడేటి రాహుల్, ఎంఈఓగా పోడేటి సంజయ్, మండల నోడల్ అధికారిగా తోడేటి రోహిత్, స్కూల్ కాంప్లెక్స్ క్లస్టర్ నోడల్ అధికారిగా కానుగంటి నరేష్, హెచ్ఎంగా చినరాయి రుచిత, పీఈటీగా బోయిని అరుణాచలం, ఉపాధ్యాయులుగా కానుగంటి మానస, చింతమడక దినేష్, మొగుల్ల రాజు, కానుగంటి చందన దీప్తి, సిద్దాల లాస్య, జిగురు రూప, బోయిని శివప్రసన్న, జిగురు రేణుకలు వ్యవహరించారు. ఉత్తమ బోధన చేసిన ఉపాధ్యాయులకు ప్రశంసా పూర్వకంగా మెడల్స్ అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ ప్రభుదాస్, మండల నోడల్ అధికారి ప్రవీణ్‌బాబు, హెచ్ఎం అజ్జ రమేష్, ఉపాధ్యాయులు , సిఆర్‌పి బాలరాజు, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ మహేష్, కిష్టయ్య, మతీన్, గణేష్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ఆరోపణలు చేస్తే చూస్తూ ఉరుకోం



కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**
సిద్దిపేట పట్టణంలోని పాత మత్స్య కార్యాలయ స్థలం విషయంలో తమపై వచ్చిన ఆరోపణలలో ఏమాత్రం నిజం లేదని సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో అయన శనివారం వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిలర్లు ధర్మవరం బ్రహ్మం, నాయకం లక్ష్మణ్, యోగి, నాగరాజురెడ్డి, కలకుంట్ల మల్లికార్జున్, సాయిఈశ్వర్‌గౌడ్, నాయిని చంద్రం, బిఆర్

**-ప్రభుత్వ స్థలాన్ని కొంత మంది కుల సంఘాల పేరుతో**

**-కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారు : మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు**

ఎస్ నాయకులు వంగ తిరుమల్‌రెడ్డి, వజీర్, మణిదీప్‌రెడ్డిలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. 2022లో పాత మత్స్య కార్యాలయం మార్చిన తర్వాత కార్యాలయ స్థలాన్ని మున్సిపాలిటికి అప్పగిస్తూ అప్పటి అడిషనల్ కలెక్టర్ ముజామిల్‌ఖాన్ తమకు న్యాయ పరంగా లెటర్ ఇచ్చారని తెలిపారు. కార్యాలయం అనుకొని వెనకాల ప్రభుత్వానికి సంబంధించిన భూమి ఉందన్నారు. సిద్దిపేట మున్సిపాలిటీకి కలెక్టర్ కార్యాలయం ద్వారా మత్స్యశాఖ వారు అప్పగించిన స్థలానికి ఫెన్సింగ్ సైతం మున్సిపాలిటీ అధ్వర్యంలో చేయించామని తెలిపారు. ఈ క్రమంలో స్థలం వెనకాల ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొంత మంది కుల సంఘాల పేరుతో కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఈ విషయమై అర్డీఓ, తహాశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తనతో పాటు ఓ కౌన్సిలర్ స్థలాన్ని కబ్జా చేస్తున్నట్లు వచ్చిన వార్తల్లో ఏమాత్రం నిజం లేదని తీవ్రంగా ఖండించారు. తమపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. గత 20 యేండ్లుగా మున్సిపాలిటీలో కౌన్సిలర్‌గా, చైర్మన్‌గా పని చేశానని ఇప్పటి వరకు ఎలాంటి అరోపణలు రాలేదన్నారు. ఇప్పటికైనా తమపై అసత్య ఆరోపణలు మానుకోవాలని లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ మధును కలిసి ఫిర్యాదు అందించారు.

### కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఐ పరశురాములు

**మిరుదొడ్డి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :**
విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని మిరుదొడ్డి ఎస్ఐ పరశురాములు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులకు వార్షిక పరీక్షల హాల్ టికెట్స్ అంజేసి మాట్లాడారు. మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదని సెల్‌ఫోన్స్ అవసరం మేరకే వినియోగించుకోవాలన్నారు. ఫోక్సో చట్టం వంటి కఠిన చట్టాలు ఉన్నాయని మీ భవిష్యత్ మీ చేతుల్లో ఉంటుందన్నారు. విద్యార్థి దశలో చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ కే.శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.20 కోట్లు మంజూరు : ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ పట్టణ మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు రూ.20 కోట్లు మంజూరయ్యాయని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టరు పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శనివారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే స్వగృహంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీఎస్. యూఎస్టీ నిధుల కింద మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు నిదులు మంజూరయ్యాయని అన్నారు. బైపాస్ రోడ్డు సీసీ నిర్మాణానికి రూ.ఐదు కోట్లు, పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం నుంచి మున్సిప్ కోర్టు వరకు సీసీ రోడ్లు నిర్మాణం కింద రూ. 2 కోట్లు, నారాయణఖేడ్ పట్టణంలోని అన్ని మున్సిపాలిటీ వార్డులకు సీసీ రోడ్లు నిర్మాణంకు ప్రతి వార్డుకు రూ.కోటి , నూతన కాలనికి సీసీ రోడ్ల నిర్మాణాలకు రూ.1.2 కోట్లు, ఎన్.ఆర్.ఐజీ ఎస్ నిదుల కింద శిథిలావస్థకు చేరిన అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ , పాఠశాలల మరమ్మతులకు రూ.6.50 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. రోడ్లు లేని గ్రామాల కు పంచాయతీ రాజ్ , ఆర్అండ్‌బి నిధలు కింద రూ. 29 కోట్లు, అడిషనల్, సీఎస్ఆర్ నిధుల కింద రూ.15 కోట్లు, ఎస్డీఎఫ్ నిధుల కింద రూ.5 కోట్లు, ఒకే భవనంలో ఆర్డీఓ, తహశీల్దార్ , ఎస్టీఓ సహయ వ్యవసాయ అధికారి కార్యాలయంకు రూ. 17 కోట్లు, ఐదేకరాలతో అండర్ గ్రౌండ్, స్టేడియంకు ప్రతిపాదన పంపించడం జరిగిందన్నారు. ఈనెల 27వ తేదిన ప్రియాంక గాంధీ చేతుల మీదుగా గృహలక్ష్మి ,గృహజ్యోతి పథకాలు ఆమె చేతుల మీదుగా ప్రారంభమవుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి నియోజకవర్గానికి మిషన్ భగీరథ నిధుల కింద రూ.కోటి మంజూరుకాగా వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణకు ఎస్.డీ ఎఫ్. నిధుల కింద అదనంగా మరో రూ.కోటి మంజూరుచేయడం జరిగిందన్నారు. వచ్చే పార్లమెంటన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో గెలుపొందడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్ని నేరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దారం శంకర్‌సేట్, మజీద్, నర్సింలు, సద్దాం, రమేష్‌చౌహన్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టరు పి.సంజీవరెడ్డి

### డిబిఎఫ్ నేత శంకర్‌కు కర్ణాటక ప్రభుత్వ ఆహ్వానం

**మిరుదొడ్డి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :**
దళితుల హక్కుల పరిరక్షణకు నిరంతరం పాటుపడుతున్న మిరుదొడ్డి మండల పరిధిలోని లింగుపల్లి గ్రామానికి చెందిన దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్‌కు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం అహ్వానం పంపింది. కర్ణాటక రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డా॥ హెచ్‌సి మహదేవప్ప అహ్వానాన్ని పంపించారు. గత రెండు రోజులుగా కర్ణాటక ప్రభుత్వ అధ్వర్యంలో నిర్వహిస్తున్న భారత రాజ్యాంగ దేశ ఐక్యత సదస్సుకు రావాలని శంకర్‌కు అహ్వానం అందింది. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ బిజెపి రాజ్యాంగాన్ని కాలరాస్తు దేశ ఐక్యతను విచ్చిన్నం చేస్తుందన్నారు. దేశ విభజన విచ్చన్న శక్తుల నుంచి రాజ్యాం గాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశ ప్రజల ఐక్యతను కాపాడుకో వాల్సిన చారిత్రక అవసరం ఉందన్నారు. కర్ణాటక ప్రభుత్వం అహ్వానం అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా అయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

### కవితమ్మను కఠినంగా శిక్షించాలి

**హుస్నాబాద్, ఫిబ్రవరి24, ప్రభాతవార్త**
తెలంగాణ ప్రాంత ప్రజలకు న్యాయం చేసేలా నీళ్ళు, నిధులు, కొలువులు అందిస్తామని చెప్పి గద్దెను ఎక్కిన రాష్ట్రమాజీ ముఖ్యమంత్రి కూతురు కల్వకుంట్ల కవిత అలియాస్ తెలంగాణతల్లిగా చెప్పుకునే తాను ఇక్కడి ప్రజల గౌరవాన్ని కించపరిచేలా మద్యం కుంభకోణానికి పాల్పడి కోట్ల రూపాయలను దండుకున్నందుకు కఠినంగా శిక్షించాలని జాతీయబిసి సంక్షేమసంఘం ప్రధాన కార్యదర్శి గొర్ల అయిలేష్‌యాదవ్ డిమాండ్ చేశారు. కవితను సిబిఐ, ఈడిశాఖలు కఠినంగా శిక్షించాలని జాతీయబిసి సంక్షేమసంఘం ప్రధాన కార్యదర్శి గొర్ల అయిలేష్‌యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అయిలేష్‌యాదవ్‌తో పాటు సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెరుమాండ్ల నర్సాగౌడ్, అశోక్‌యాదవ్, అక్కు శ్రీనివాస్, పచ్చిమట్ల శ్రీకాంత్‌గౌడ్, కార్యదర్శులు అశోక్‌యాదవ్, ఎస్ పద్మ, చేరాల తిరుపతి, ఇసంపల్లి తిరుపతి, జంగం యాదయ్యయాదవ్, దొంతరబోయిన శ్రీనివాస్, కొలిపాక అశోక్, కుర్ర మల్లయ్య, ప్రకాష్‌లు పాల్గొన్నారు.

### శ్రీవారిని దర్శించుకున్న జడ్పీటిసి దంపతులు



తిరుమలలో శ్రీ వెంకటేశ్వరుడిని దర్శించుకుంటున్న జడ్పీటిసి పైతర మీనాక్షి సాయికుమార్

**మునిపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతార్త:**
ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూర్ జిల్లాలో ఏడుకొండలపై కొలవున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని జడ్పీటిసి సభ్యులు పైతర మీనాక్షి సాయికుమార్ దంతపులు శనివారం దర్శించుకున్నారు. ఆలయంలో తెలంగాణ ప్రజలు సుఖశాంతులతో ప్రశాంత జీవనం సాగించేలా ఆశీర్వదించాలని శ్రీ వారిని వేడుకున్నట్లు జడ్పీటిసి దంతపులు పేర్కొన్నారు.

### రేజింతల్‌లో వృద్దురాలి అదృశ్యం

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**
ఇంట్లో చెప్పాపెట్టకుండా వెళ్లిన వృద్దురాలు అదృశ్యమైన సంఘటన మండలంలోని రేజింతల్ గ్రామంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి హద్నూర్ పోలీసుల కథనం ప్రకారం... పోలీసు ఠాణా పరిధిలోని రేజింతల్ గ్రామానికి చెందిన గౌని గుండమ్మ (74) శుక్రవారం రాత్రికి ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయిందన్నారు. అదృశ్యమైన గుండమ్మ కుమార్తె రాయికోడ్ మండలం యుసూఫ్‌పూర్ గ్రామానికి చెందిన తలారి శామమ్మ ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## వ్యవసాయ అవసరాలకు విద్యుత్ కోతలు ఉండవు

**-ఇంచార్జి ఎస్ఈ, డిఈ మహేష్‌కుమార్**



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మహేష్‌కుమార్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
వ్యవసాయ సాగుకు సరిపడా విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని గృహ అవసరాలకు ఎలాంటి అంతరాయం ఉండదని విద్యుత్ ఇంచార్జి ఎస్ఈ, డిఈ మహేష్‌కుమార్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. సిద్దిపేట సబ్ డివిజన్, దుబ్బాక సబ్ డివిజన్, సిద్దిపేట రూరల్ సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి కోతలు అంతరాయం ఉండదని తెలిపారు. రబీ(యాసంగి) పంట చేతికందేవరకూ ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉత్పన్నం కాబోవని తెలిపారు. క్రింది స్థాయి సిబ్బంది సైతం విద్యుత్ వినియోగదారులకు పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు. డిమాండ్‌కు సరిపడా విద్యుత్ ఉందన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా సరఫరా చేయడానికి తాము ప్రణాళికలు సిద్దం చేసుకున్నట్లు తెలిపారు.

### సిసిరోడ్డు నిర్మాణానికి భూమిపూజ



సిసిరోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

**హుస్నాబాద్, ఫిబ్రవరి24, ప్రభాతవార్త**
హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలో శనివారం రోజున సిసిరోడ్డు పనులకు ఆ గ్రామ ఎంపిటిసి బాణాల జయలక్ష్మితో కలసి టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సిసిరోడ్ల నిర్మాణంతో పాటు గ్రామ అభివృద్ధి కొరకు కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన నిధుల్లో నుండి రూ 20లక్షలు స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సిఫారసు మేరకు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నిధులు మంజూరుకు కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్, ప్రధాని మోడీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, పార్టీ జిల్లా కార్యదర్శి చిత్తారి రవిందర్, మండల అధ్యక్షులు బంక చందు, నాయకులు జైపాల్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.